విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

విశాలాంధ్ర

సంపుటి 24 సంచిక 233 | విజయవాడ 1—12—74 ఆదివారం | 6 పేజీలు 25 పైసలు

7024 06

భారత్ - జెకొల వాణిజ్యం పెంపుకు చర్యలు

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత్ - జెకొస్లోవేకియాల మధ్య ప్రస్తుతం జరుగుతున్న వాణిజ్య స్థాయిని 100 కోట్లనుండి 5 వ ప్రణాళికాంతానికి రెట్టింపు చేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోబడతాయి

డిసెంబరు 2వ తేదీన జెకొస్లోవేకియా ప్రధాని లుబోమిర్ స్ట్రౌగల్ భారత్ పర్యటనకు రానున్నారు ఆయన భారత్‌లో 7 రోజులపాటు పర్యటన సందర్భంగా ఇందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు జరగవచ్చును

అమరవీరుల స్థూపంవద్ద పుష్పమాలను ఉంచుతున్న శ్రీ రావినారాయణరెడ్డి

మహాసభలో ప్రసంగిస్తున్న శ్రీ రాజశేఖర్

రాజకీయ తీర్మానం ప్రతిపాదిస్తున్న శ్రీ తిమ్మారెడ్డి సత్యనారాయణ

ప్రతినిధులలో ఒక భాగం

ఐక్య పార్టీ ఉజ్వల రాజకీయ ప్రతిష్ట పునస్సాధనకై కృషి

అట్టి రాజకీయ నిర్మాణస్థాయికి పార్టీ చేరుకున్నదని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి 13 వ మహాసభలో శ్రీ గిరిప్రసాద్ ఉద్ఘాటన

జి.డి.ఆర్. ప్రధాని హైద్రాబాద్ రాకనేడే

హైదరాబాద్, నవంబరు 30

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రధాని సిందర్‌మన్ రేపు సాయంత్రం 3 20 గంటలకు ప్రత్యేక విమానంలో ఇక్కడికి వస్తారు డిసెంబరు 2 వ తేదీ మధ్యాహ్నం వరకు ఆయన ఇక్కడ వుంటారు.

డిసెంబరు రెండవ తేదీన ఆయన బి హెచ్ ఇ. యల్., సాలార్‌జంగ్ మ్యూజియం సందర్శిస్తారు

మధ్యాహ్నం 12-30గంటలకు [illegible] బయలుదేరి వెళతారు

శ్రీమతి సిందర్‌మన్ డిసెంబరు 2 వ తేదీ ఉదయం స్థానిక నిర్మల్ వర్క్సు, లేపాక్షి చేతివస్తువుల ఎంపోరియం, సాలార్‌జంగ్ మ్యూజియం సందర్శిస్తారు

THE COLLEGE OF BUSINESS MANAGEMENT

Recognised & Affiliated to
The Institute of Business Management (India)
CHIKKADPALLY HYDERABAD 500 020 INDIA.

BOYS & GIRLS ● BY POST & IN PERSON ● EMPLOYED & UNEMPLOYED

Admissions are going on for limited seats for the following courses :-
(a) GRADUATESHIP — A M I B M (India) Part A & B
(b) DIPLOMA — A. I B M (India)
ADMISSION QUALIFICATIONS Any Graduate degree for course (a) and S S L C or its equivalent for course (b)
STUDENTS FROM ALL OVER INDIA AND ABROAD ARE ON ROLLS.
SPECIAL FEATURES Qualified/Experienced Staff Up-to-date Library Modern methods of Teaching Hostel for outsiders.
DETAILED PROSPECTUS RUPEES FOUR BY CASH & RUPEES FIVE BY MONEY ORDER
PRINCIPAL

ADMISSION NOTICE FOR

GOVT OF INDIA & UNION STATES — RECOGNISED DIPLOMAS & DEGREES

BOYS & GIRLS ● BY POST & IN PERSON ● EMPLOYED & UNEMPLOYED

Admissions are going on for limited seats for the following courses
1 GRADUATESHIP (B E) AMIE (I). Studentship Section A & B in Civil, Mech Electrical Chemical Metallurgical Mining & Electronics & Communication Engineering
2. GRADUATESHIP (B E) Electronics & Telecommunication (AMIETE India), Section A & B (The College is having its own upto-date laboratory for practicals with all modern equipments)
3. GRADUATESHIP (B E) Aeronautical Engineering Studentship Section A & B (All branches)
4. GRADUATESHIP (B E) Electronics & Radio Engineering (I.E R E UK).
5 GRADUATESHIP (B E) Marine Engineering (U K)
6. GRADUATESHIP (B E) Production Engineering (U K).
7 GRADUATESHIP (B E) Naval Architect (U K)
8 GRADUATESHIP (B E) Chemical Engineering (AMII CHEM E.). Studentship Section A & B
9 GRADUATESHIP (B E) Metal Engineering (I I M India)
10 GRADUATESHIP (B E) Surveyor of The Institute of Surveyor (India)
(ALL THE ABOVE COURSES ARE RECOGNISED BY THE GOVT OF INDIA AND ALL UNION STATES AS EQU TO B E OR B TECH DEGREE)
11 GRADUATESHIP Automobile Engineering (AMIAE) Studentship Section A & B
12. A M I M I (India) Diploma Standard in Automobile Engineering (For courses 11 & 12 this College is having its own workshop for practicals and also approved examination centre)
13 STATE BOARD OF TECHNICAL EDUCATION A P DIPLOMAS L C E L M E L E E & L C R E (Entrance & Final Year)
14 GOVT OF A P DIPLOMAS C I Mechanical & Electrical.
15 CITY & GUILDS (LONDON) Electrical Diploma (L. E).
16 CITY & GUILDS (LONDON) Radio & T V
17 GOVT OF INDIA — Radio officers Course (COP)
18 DIPLOMA COURSES IN REFRIGERATION AND AIR CONDITIONING
19 GOVT OF A P Agriculture Engineering
20 DRAUGHTSMANSHIP Civil & Mechanical Engineering
ADMISSION QUALIFICATIONS S S C or H S C or P U C or Inter or B Sc or Diploma Holders with any subjects.

అందుబాటులో గల సౌకర్యాలు —

ఉద్యోగులు నిరుద్యోగులు షిఫ్ట్ మీద పనిచేస్తున్నవారు అయిన విద్యార్థులకు, రెగ్యులర్ - ఉదయం - సాయంకాలం తరగతులు వర్క్‌షాపు శిక్షణ గ్రంథాలయము క్రీడలు, హాస్టల్ సౌకర్యాలు కూడ ఉన్నాయి హాస్టల్ విద్యార్థులు సెలవు కాలంలో వర్క్‌షాపు శిక్షణపొందే సౌకర్యాలు కూడ ఉన్నాయి

OFFICE HOURS 8 am to 2 pm & 4 pm to 8 pm Sunday 9 am to 1 pm.
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
DETAILED PROSPECTUS RUPEES FIVE BY CASH & RUPEES SIX BY MONEY ORDER

THE COLLEGE OF ENGINEERS

CHIKKADPALLI HYDERABAD 500 020 (INDIA)

ఆఫీసర్ ఇన్‌ఛార్జ్
నిపెన్ చందర్
బి ఎమ్ ఎస్ ఇ (యు ఎస్ ఎ)
ఎమ్ ఐ ఎమ్ ఇ ఎమ్ ఐ బి ఎమ్
ఎమ్ ఐ ఏ ఇ (ఐ) ఎ జి ఐ ఎ (యు కె)

ప్రిన్సిపాల్
ఎన్ ఎమ్ రావు
బి ఇ, ఎమ్ ఐ ఇ (ఐ)

గమనిక
విశాఖపట్నంలో అతిత్వరలోనే ఒక బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించటానికి, కాలేజ్ ఆఫ్ ఇంజనీర్స్ మేనేజ్‌మెంటువారు నిశ్చయించారు దీని విషయమై ముందు ప్రకటనలకు ఎదురుచూడవలసిందని, విద్యార్థులకు సలహా ఇస్తున్నాము

చంద్రంనగర్ (విశాఖ), నవంబరు 30

"ఆంధ్రప్రదేశ్ ప్రజాజీవనంలో ఉమ్మడి పార్టీకున్న రాజకీయ స్థానం సమున్నత ప్రతిష్టను తిరిగి సంపాయించడానికి మనం ప్రయత్నించగలం ప్రయత్నించాలి [illegible] నేడు మనపార్టీకుంది" అని ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి 13 వ మహాసభకు నిర్మాణ నివేదిక సమర్పిస్తూ శ్రీగిరిప్రసాద్ అన్నారు

గురువారం రాత్రి ఆయన ప్రసంగించారు 1971 లో పార్టీ 12 వ మహాసభ నుండి ఈనాడు 13 వ మహాసభ జరిగేనాటికి ఈ మూడేళ్ళలో పార్టీ బలం ఎంతగానో పెరిగిందనడానికి సభ్యత్వమే తార్కాణం పార్టీ సభ్యత్వం నాడు 35585 ఉండగా నేడు 57529 ఉంది

ప్రాథమిక శాఖల సంఖ్య 2000 నుండి 2930 కి పెరిగింది ఈ దశాబ్దంలో ప్రప్రథమంగా రు 10 లక్షల పార్టీ నిధి సేకరణలో జయప్రద మయ్యాం ఇందులో మఖ్దూం భవన నిర్మాణానికి సేకరించిన నిధులుకూడా కలిసే ఉన్నాయి 1973 లో రు 6 లక్షల పార్టీనిధి వసూలు చేయబడింది ఖమ్మంలో సుర్కన్న భవన్ గుంటూరులో "మల్లయ్య లింగం భవన్"వంటి జిల్లా పార్టీ కార్యాలయాల నిర్మాణానికి ఖర్చయినది రు. 3 లక్షలుకూడా యిందులో కలిసిఉంది

గర్వకారణం

1974 లో పార్టీకి పెద్ద మొత్తాలను పారిశ్రామిక కార్మికులే యివ్వడం మనకు గర్వకారణం సింగరేణి బొగ్గుగనుల కార్మికులు విశాఖలో హార్బర్ తదితర యూనియన్ల కార్మికులు, చిట్టివలస జూట్ కార్మికులు, గుంటూరు పొగాకు కార్మికులు తదితరులు అత్యధికంగా యిచ్చారు

మహత్తర పోరాట ఫలితాలు

అధిక ధరలకు వ్యతిరేకంగా, భూసంస్కరణలకోసం పార్టీ ఎన్నో ప్రజాపోరాటాలు, సమ్మెలు ఆందోళనలు నడిపింది దొంగ నిల్వల వెలికితీత ఉద్యమాన్ని జయప్రదంగా సాగించింది

వేర్పాటువాదకుట్రను పార్టీ ప్రతిఘటించిన తీరు దేశవ్యాప్తంగా ప్రగతిశీల, దేశభక్తి యుతశక్తుల ప్రశంసల నందుకుంది

మనపార్టీ సభ్యులు నాయకులు బ్రహ్మాండమైన సమరశీల ప్రజాసంఘాలను నిర్మించారు ట్రేడ్‌యూనియన్లు వ్యవసాయకార్మిక సంఘం, రైతుసంఘం మహిళాసమాఖ్య, యువజన విద్యార్థి సమాఖ్యలు బలోపేత

(మిగతా 2 వ పేజీలో)

మహాసభ విశేషాలు

మహాసభ ప్రారంభానికి ముందు ప్రతినిధులకు స్వాగతం చెపుతూ విశాఖకు చెందిన డాక్టర్ త్రినాథరావు, వరంగల్‌జిల్లా ప్రజానాట్యమండలికి చెందిన శ్రీ యాదగిరి కుమారి పద్మలు పాడిన స్వాగతగీతాలు ప్రతినిధులను బాగా ఆకర్షించాయి

పట్టణంలో పలుప్రాంతాలలో దాదాపు 200 బ్యానర్లు కట్టారు దొంగ బంగారాన్ని, డబ్బును బయటకులాగాలని ఇటీవల 65కిలోల దొంగ బంగారం పట్టుబడ్డ ప్రాంతంలో ఒక బ్యానరు సాహిత్యం ప్రజలకొరకు అన్ని గ్రంథాలయాల వద్దనూ, కళ ప్రజలకోసమని కళా మందిరాలు థియేటర్ల వద్ద, యింకా పలుచోట "విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు" "విద్యార్థి యువజనులారా సమ

(మిగతా 2వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుల మహోజ్వల ఆదర్శం

చంద్రం నగర్, నవంబరు 30

వేర్పాటువాదానికి వ్యతిరేకంగా జయప్రదంగా సమరం సాగించిన ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, మితవాద అభివృద్ధి విరోధకులను ఓడించే మహోజ్వల [illegible] చూపిందని కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మోహిత్‌సేన్ జేజేలు పలికారు

అతివాద అవకాశవాదానికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలోనూ, మొదట మార్క్సిస్టు పార్టీకి పోయిన వేలాదిసభ్యులు సానుభూతిపరులను తిరిగి సాధించుకోవడం లోనూ అన్ని శాఖలకంటే ఆంధ్రప్రదేశ్ శాఖ ఎన్నోవిజయాలు సాధించింది ఇది ఆదర్శం, ఉత్తేజకరమైంది అన్నారు

జాతీయ పరిస్థితిని ప్రస్తావిస్తూ "పరిస్థితులు మారబోతున్నాయి పెద్ద యెత్తున మారబోతున్నాయి ఉన్న సమస్యల్లా ఏమంటే తిరగబడుతున్న ప్రజానీకాన్ని సమీకరించాలి వామపక్షానికి మొగ్గు తెచ్చేందుకు విప్లవ పురోగామి పార్టీ సేపు వారిని కూడగట్టాలి పరిస్థితిని అర్థం చేసుకోవాల్సిన అవసరమెంతో ఉంది. పార్టీ చైతన్యంతో ముందడుగు వెయ్యాలి

బీహార్ ఘటనలు మనపార్టీ బృహత్తర

(మిగతా 2వ పేజీలో)

భారత్, రుమేనియా వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబరు 30

భారత్ - రుమేనియాలు 1975 సంవత్సరానికి సంబంధించిన వాణిజ్య ఒప్పందంపై నేడు సంతకాలు చేశాయి ఈ ఒప్పందం ప్రకారం 1975 లో రెండు దేశాల మధ్య రు 113 కోట్ల మేరకు వాణిజ్యం జరుగుతుంది రసాయనిక ఎరువులను రుమేనియా అధికంగా భారత్‌కు సరఫరా చేస్తుంది.

ఈఒప్పందం ప్రకారం 1975 లో భారతదేశం రుమేనియాకు ముడిఇనుము కాఫీ, జూట్ వుత్పత్తులు, మిరియాలు తోళ్ళు, చర్మాలు నూలు వస్త్రాలు మందులు, యంత్రపరికరాలు డీసిల్ ఇంజన్లు, రైల్వే పరికరాలు ఎగుమతి చేస్తుంది.

భారతదేశం రసాయనిక రువులు, నూనె త్రవ్వకం యంత్రాలు ఉక్కు ఉత్పత్తులు, టెలివిజన్ పరికరాలు తదితాలను దిగుమతి చేసుకుంటుంది

బొంబాయిలో నుమేరీ

బొంబాయి నవంబర్ 30

సూడాన్ అధ్యక్షుడు గఫార్ మహమ్మద్ నుమేరీ ఈ రోజు నగరంలో పర్యటించేందుకు యిక్కడి కొచ్చారు

పూనా నుండి ప్రత్యేక భారత వైమానికదళ విమానంలో వచ్చిన నుమేరీకి విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ అలీయావర్ జంగ్, ఆరోగ్య శాఖ మంత్రి రఫిక్ జకారియా స్వాగతం పలికారు.



ప్రేక్షక మహాశయులందరికీ
మా ప్రేమపూర్వక అభినందనలు

1-12-1974న
విజయవాడ జైహింద్ టాకీస్‌లో
శతదినోత్సవం

సా.4-30 నుండి 6 గం.వరకు

ఈ చిత్రవిజయంలో భాగం పంచుకున్న
మీ అభిమాన నటీనటులూ, సాంకేతికనిపుణులు
సాయంకాలం 6 గంటల కు స్టేజీ మీదకు
వచ్చి బహుమతులను గ్రహించనున్నారు.
మీ అభిమాన నటుడు, నటరత్న, పద్మశ్రీ
నందమూరి తారకరామారావు గారు
బహుమతుల నందజేస్తారు
ప్రేక్షక మహాశయులకు మా హృదయపూర్వక
కృతజ్ఞతలు

విజయవాడ జైహింద్
హైదరాబాద్ సాగర్
హైజాక్స్, సరస్వతి
గుంటూరు, నాజ్ అప్సర

కాకినాడ మినర్వాటాకీస్
రాజమండ్రి వెంకటనాగదేవి
నెల్లూరు శేష్‌మహల్
భీమవరం స్వామిజిటాకీస్

AVM PRODUCTIONS

వాణిజ్య పునరుద్ధరణ ఒప్పందంపై భారత్ - పాక్‌ల సంతకాలు

డిసెంబరు 7 నుండి నిషేధం తొలగింపు

న్యూఢిల్లీ నవంబరు 30

భారత - పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య పునరుద్ధరణకు సంబంధించిన ఒప్పందంపై రెండు దేశాలు నేడు సంతకాలు చేశాయి

వాణిజ్యంపై 10 సంవత్సరాలుగా గల నిషేధాన్ని డిసెంబరు 7 వ తేదీ నుండి రద్దు చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రెండు దేశాలు అంగీకరించాయి

ఒప్పందంపై పాక్ వాణిజ్యశాఖ కార్యదర్శి అహ్మద్ నాయక్ భారత వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ వై టి షాలు సంతకాలుచేశారు. వాణిజ్య పునరుద్ధరణపై నాలుగు రోజులపాటు చర్చలు జరిగాయి

వాణిజ్యం విమాన ప్రయాణ పునరుద్ధరణపై చర్చలకు గత సెప్టెంబరులో భారతదేశం చొరవ తీసుకొన్నది. అయితే విమాన ప్రయాణాల పునరుద్ధరణపై రెండు వారాల క్రితం ఉభయదేశాల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

రెండు దేశాలలో అమలులోవుండే విదేశీ మారక ద్రవ్య బంధనల ప్రకారం రూపాయి మారకం ప్రాతిపదికగా వాణిజ్యం జరుగుతుంది.

భారత్‌కు నౌకల సరఫరాకు జి.డి.ఆర్. సంసిద్ధత

న్యూఢిల్లీ నవంబరు 30

రానున్న అయిదు సంవత్సరాలలో నాలుగు లేక అయిదు నౌకలను భారత దేశానికి సరఫరా చేయటానికి తూర్పు జర్మనీ తన సంసిద్ధతను వ్యక్తంచేసింది.

బొకారో ఉత్పత్తిలో పురోగతి

పాట్నా నవంబరు 29

అక్టోబరు మాసంలో 68939 టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయటంద్వారా బొకారో ఉక్కు కర్మాగారం పురోగతిని సాధించిందని ఇక్కడి అధికార వార్తలు తెలిపాయి. సరాసరి ఒక రోజు ఉత్పత్తి 2224 టన్నులు కాగా ఒక్క రోజులోనే 2634 టన్నుల అత్యధిక ఉత్పత్తి అక్టోబరు 31 న రికార్డు చేయబడిందని ఆ వార్తలు పేర్కొన్నాయి.

ఈ సంవత్సరంలో బరన్ ఫౌండ్రీలో ఇప్పటికి సరాసరి ఉత్పత్తి మొత్తం వార్షిక ఉత్పత్తిలో 85 లక్షల టన్నులలో 80 శాతం వుంది

కావేరీలోయ సంఘం ఏర్పాటు

నదీ జలాల సమస్య పరిష్కారానికై మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అంగీకారం

న్యూఢిల్లీ నవంబరు 29

కావేరి నదీజలాల వినియోగంపై "కావేరీలోయ అధికార సంఘం ఏర్పాటుకు కేరళ తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేటి రాత్రి అంగీకరించారు

పెక్కు సంవత్సరాలుగావున్న కావేరి జటిల సమస్య నేడు రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ఆరుగంటల చర్చల అనంతరం కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ సమక్షంలో చాలవరకు పరిష్కారమయింది

సంఘం ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందంపై మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతకాలు చేస్తారు

అధికార సంఘం, ఏ ఏ రాష్ట్రాలు ఏ మేరకు జలాలను వినియోగించుకోవాలో నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయాలను మూడు రాష్ట్రాలు తప్పనిసరిగా ఆమోదించాలి. ఈ సంఘానికి కేంద్ర సాంకేతిక ఆఫీసరు అధ్యక్షులుగా వుంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక ఆఫీసర్లు యీ సంఘ సభ్యులు

ఈ ఒప్పందం తమకు 90 శాతం మేరకు సంతృప్తికరంగా వున్నదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చెప్పారు.

పెస్టిసైడ్సు ఇండియా వారి
అత్యంత శక్తివంతమైన క్రిమినాశక మందు
ఫాస్వెల్ 34 EC
(మెసర్సు వెల్సికాల్ కెమికల్ కార్పొరేషన్,
చికాగో, అమెరికావారి రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు)
వరి, ప్రత్తి, జొన్న, మొక్కజొన్న కంది మొ॥ పంటల పూర్తి రక్షణకు అన్ని రకముల గొంగళి పురుగులు కాయ కాండము తొలుచు పురుగులు, పేనుబంక, ఎర్రనల్లి మొ॥ పురుగులను నిర్మూలించే సాటిలేని శక్తివంతమైన క్రిమి నాశకమందు ఫాస్వెల్ 34 EC.
డిస్ట్రిబ్యూటర్స్ :
ఆకి క్రిష్ణయ్య అండ్ కో
(న్యూ పరం)
శ్రీ రామకృష్ణారైస్‌మిల్ బిల్డింగ్స్, సామారంగంచౌకువద్ద
కందులవారివీధి - విజయవాడ-520001
గ్రామ్స్: 'WELCOME' ఫోన్స్: 61432 73703 (ఆఫీసు)
70130-73513 (రెసిడెన్సు)
పెస్టిసైడ్స్ ఇండియా వారి డి డి టి 25 Ec పారటాక్స్ (పెరాథియన్ డస్ట్) పాస్వెల్ 34 Ec యవాల్కర్ ఇన్‌సెక్టిసైడ్స్ వారి ఎండిన్ డి డి టి 20 Ec పెరాథియన్ 2% డస్ట్, పైసీర్ ఆగ్రో ఇండస్ట్రీస్‌వారి డి డి టి 50% మరియు అన్ని ప్రఖ్యాత సంస్థల క్రిమినాశక మందులు రెడీ స్టాకు నుండి లభించును
Suvarna

మీరు దేని కోసం ఎదురు చూస్తున్నారు?
-రూపాయి విలువ 20 పైసలకు తగ్గిపోడానికా?
ఎంతటి నిరాశలోనైనా ఒక ఆశాకిరణం కనిపించక పోదు. రూపాయి విలువ నానాటికీ తగ్గిపోతూ ఉండటం గమనిస్తే అందులో కనీసం వొకరకమైన తృప్తి మాకు కలుగుతుంది. రూపాయి విలువ వంద పైసలనుంచి, గత పన్నెండేళ్ల కాలంలో 30 పైసలకు తగ్గిపోయింది. మరో మూడు నాలుగేళ్లు గడిచాక దాని విలువ ఎలా ఉండబోతుందో చెప్పలేం. దీన్నిబట్టి తేలేదేమంటే మీరిప్పుడు ఒకే మొత్తంగా డబ్బు సమకూర్చుకో గలిగినట్టయితే మీరు దాని పెట్టే ఏ ఉత్పత్తిదాయకమైన పెట్టుబడిలోనైనా, దాని విలువ ఉత్తమంగా ఉంటుంది కాబట్టి, మార్గదర్శిలో సభ్యులు కావటానికి, ఇంతకన్న మంచి తరుణం మరొకటి లేదు ఎందుకంటే మార్గదర్శిలో మీరు ఒకే మొత్తంతో డబ్బు సులభంగా సమకూర్చుకోగలరు- లేదా, నిర్ణీతగడువులకు పొదుపు చేసుకోగలరు - ఎలాగైనా ఆకర్షణీయమైన డివిడెండ్లు తప్పకుండా లభిస్తాయి
డబ్బుకోసమేనా మీ చింత ?
మార్గదర్శి ఉన్నది మీ చెంత!
మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
బ్రాంచీలు హైదరాబాద్ (అబిడ్ సెంటర్ లక్డీ-కా-పుల్) సికింద్రాబాద్ విజయవాడ
విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, కర్నూలు, వరంగల్

కృష్ణా ఎక్స్‌ప్రెస్ సీట్ల పెంపు

హైదరాబాద్ నవంబరు 29

సికింద్రాబాద్ గుంటూరుల మధ్య నడుస్తున్న కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కు డిసెంబరు ఒకటవ తేదీ నుండి మరొక రెండవ తరగతి కోచ్‌ను ఎటాచ్ చేయనున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు

భారత్ జి. డి. ఆర్.ల సహకార కమిషన్

న్యూఢిల్లీ నవంబరు 29

ఆర్థిక శాస్త్రీయ, సాంకేతిక సహకార కమిషన్ ఏర్పాటుకు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, భారత్ ప్రధాన మంత్రులు నేడిక్కడ అంగీకరించారు

తూర్పు జర్మనీ ప్రధాన మంత్రి సెండర్మన్ భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీలు రెండుగంటలపాటు చర్చించారు. కమిషన్‌ను ఏర్పాటు చేసుకోవాలని యీ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందంపై తూర్పు జర్మన్ ప్రధాని, భారత్ పర్యటనను ముగించుకొని వెళ్ళేలోగా సంతకాలు జరుగుతాయి

చర్చల అనంతరం ఉభయ ప్రధానులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చర్చలు చాలా ఫలప్రదంగా వున్నాయని, స్నేహపూరిత వాతావరణంలో జరిగాయని తెలిపారు.

ఉభయ ప్రధానులు మొదట సలహాదారులు లేకుండా సమావేశమయ్యారు. ఆ తర్వాత సీనియర్ సహచరులు వారితో కలిశారు

డి.ఎ. పెంపుకై విజ్ఞప్తి

రాష్ట్ర యన్. జి ఓల అసోసియేషన్‌చే ముఖ్య మంత్రికి మెమొరాండం

హైదరాబాద్ నవంబరు 29

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం పెంచవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావుకు రాష్ట్ర యన్ జి ఓల అసోసియేషన్, అధ్యక్షులు శ్రీ బి బి రామకృష్ణారావు నిన్న సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు

కరువు భత్యంలో వ్యత్యాసం ఉద్యోగుల వేతనాలలో 9 నుండి 12 శాతం వరకు వుందని మెమొరాండంలో పేర్కొన్నారు. 1974 జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్ నుండి చెల్లించవలసిన మూడు దఫాల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. అదనపు డి. ఎ. లో 50 శాతం నిర్బంధ డిపాజిట్ పథకం క్రింద జమ చేయవలసి వున్నందున ఉద్యోగులకు అదనంగా లభించేది రు. 9 ల నుండి రు. 20 ల వరకు మాత్రమేనని తెలియచేశారు

వీలైనంత త్వరలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు

ముఖ్య మంత్రికి లారీ ఓనర్ల మెమోరాండం

విజయవాడ నవంబరు 29

లారీ బాడుగ యితర విషయాలపై ఒక కమిటీనివేసి విచారణ జరిపించి బాడుగలను నిర్ణయించితే తాము కట్టుబడి వుండగలమని కృష్ణాజిల్లా లారీఓనర్లు అసోసియేషన్ ముఖ్యమంత్రికి నేడిక్కడ తెలిపింది.

అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె పాండురంగారావు ముఖ్యమంత్రికి ఒక మెమొరాండాన్ని సమర్పించారు

విశేషాసుల సంఘం టి వి యస్, యస్ ఆర్ యం టి యం జి బి వంటి సంస్థలు, మరికొన్ని కంపెనీల వారితో ఒక కమిటీగా ఏర్పడి, మైలుకు ఎంత బాడుగయిస్తే సరిపోతుందో నిర్ణయిస్తే తాము కట్టుబడి వుండగలమన్నారు

లారీ నిర్వహణ ఖర్చులు పెరిగినందువల్ల కనీస రేటును తాము నిర్ణయించామని, అది ట్రాన్సుపోర్టు కంపెనీలకు బాధాకరమవడం విచారకరంగా వున్నదని తెలిపారు

9 టన్నులు, 6 టన్నులకు మించి వెయిట్‌లు వెయ్యకూడదన్న తమ నిర్ణయం అమలు కొన్ని ట్రాన్స్‌పోర్టు కంపెనీలకు యిబ్బందిగా వుందన్నారు. కొన్ని ట్రాన్సుపోర్టు కంపెనీలు 10 టన్నులు లోడు అని చెప్పి 12 టన్నులవరకు కూడ సరుకు వేయటానికి అలవాటుపడటం యిందుకు కారణమన్నారు

లారీ యజమానులకు విశదముగా తెలియజేయడానికి మాత్రమే లారీలను తాము ఆపుచుండగా "అనధికార" చెక్‌పోస్టులు పెట్టామనటం అభాండం వేయటమేనన్నారు

తమ చర్యలవల్ల కొందరి దొంగవ్యాపారాలు వ్యాగన్లు గుర్తులను సంపటం సాగకపోవటంవల్లే కొంతమంది యీఅభాండము వేస్తున్నారన్నారు

జయప్రకాశ్ కప్పదాటు

శ్రీ రాజేశ్వరరావు సూటి ప్రశ్నకు

పాట్నా నవంబరు 29

దేశంలోని 75 గుత్త సంస్థలకు వ్యతిరేకంగా, సమగ్ర భూసంస్కరణలకోసం ముందుకువస్తే జయప్రకాశ్‌ను బలపరచగలమన్న కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు సూటి ప్రతిపాదనకు సమాధానాన్ని జయప్రకాశ్ నేడిక్కడ దాటవేశారు.

ఒక విలేకరి ప్రశ్నకు సమాధానం చెపుతూ "కమ్యూనిస్టుపార్టీతో వాగ్యుద్ధానికి దిగ దల్చలేదు" అని ఆయన పత్రికల వారితో అన్నారు

వ్యాపార రంగంలో అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు నూతన పోరాటసంఘటనను ఏర్పాటు చేయాలని తాను తలపెట్టినట్లు జయప్రకాశ్ ప్రకటించారు

ఏ రాజకీయ పార్టీకి రహస్య విరాళాలివ్వవద్దని పారిశ్రామిక సంస్థలను, గుత్త వాణిజ్య సంస్థలను కోరటం జరుగుతుందని శ్రీ నారాయణ్ పత్రికల వారికి చెప్పారు,

ఇందుకు వారు అంగీకరించకపోతే వారి ఫ్యాక్టరీలను స్థంభింపచేయటం లేదా బహిష్కరించటం జరుగుతుందన్నారు. అంగీకరించని వారిపై ఏమి చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తరువాత నిర్ణయించటం జరుగుతుందన్నారు

ఈ సంఘటనలో పారిశ్రామిక కార్మికులు ప్రముఖపాత్ర వహించవలసి వుంటుందన్నారు

నక్సలైట్ల మద్దతును పొందేందుకు మీరు సిద్ధంగా వున్నారా ? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏ పార్టీ మద్దతునైనా అంగీకరించేంత బలం మా ఉద్యమానికి వుంది" అని ఆయనన్నారు. శ్రీ సత్యనారాయణ సింగ్ నాయకత్వాన గల ఉగ్రవాదులు తమ ఉద్యమాన్ని బలపరుస్తున్నారని ఆయన చెప్పారు

మీ ఉద్యమానికి పూర్తి మద్దతు నిచ్చేందుకు మార్క్సిస్టుపార్టీ ఎందుకు వెనుకంజ వేస్తూందని ప్రశ్నించగా, జనసంఘ్ సిండికేట్‌ల బూచి వారికి మార్గావరోధంగా వుంది అయితే మార్క్సిస్టు పార్టీలో పునరాలోచన జరుగుతుంది" అని సమాధానమిచ్చారు

త్వరలో లెవీ చక్కెర ధర పెంపు

మద్రాస్, నవంబర్ 30

కేంద్ర ప్రభుత్వం లెవీ చక్కెర ధరను పెంచటానికి అంగీకరించింది. రెండు మూడు వారాల్లో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించవచ్చు.

ఈ విషయాన్ని భారత చక్కెర మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి మారుతి విశ్వే నేడిక్కడ పత్రికావిలేకరుల గోష్టిలో తెలియచేశారు

టారిఫ్ కమిషన్ నివేదిక, ఇటీవల చెరకు ఉత్పత్తిదారులకిచ్చే ధరను పెంచడాన్ని ప్రాతిపదికగా ఏ మేరకు లెవీ పంచదార ధరను పెంపుచేయాలన్న విషయమై ప్రభుత్వం వివరాలను రూపొందించుతున్నది

లెవీ పంచదారకు ధరను పెంచాలని మిల్లర్ల అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరిందని శ్రీ విశ్వే తెలిపారు

అస్సాంలో భాషా ఆందోళన విరమణ

గౌహతి నవంబరు 29

భాషా సమస్యపై 11 రోజులుగా సాగిస్తున్న ఆందోళనను భాషా సాహిత్యసభ నేడు విరమించింది.

గిరిప్రసాద్ ఉద్ఘాటన

(1 వ పేజీ తిరువాయి)

మయ్యారు అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్యమండలిని పునరుద్ధరిస్తున్న మన క్యాడర్స్ సాంస్కృతిక రంగంలో గణనీయమైన పురోగతి సాధించారు

సైద్ధాంతిక పటుత్వం

మనపార్టీ సైద్ధాంతికంగా పటిష్టమైంది మన సిద్ధాంత కార్యకలాపాలు విస్తరించాయి మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఇప్పుడు రాష్ట్ర వ్యాపిత సంస్థగా రూపొందింది

1972 నుండి మనం 132 పార్టీ రాజకీయ పాఠశాలలు నిర్వహించాం. వాటిలో 10211 మంది క్యాడర్స్ రాజకీయసైద్ధాంతిక శిక్షణ పొందారు

3 వేల మందితో జనసేవాదళం

మనపార్టీకిప్పుడు 3000 మంది జనసేవాదళ్ వలంటీర్లున్నారు

ప్రదేశ్ కేంద్రాన్ని 60 మందికి పైగా సిబ్బందితో బలోపేతం చేయడం పెద్ద నిర్మాణపరమైన విజయం. కార్యకర్తలలో విశ్వాసాన్ని దృఢతరం చేయగల బలీయమైన పార్టీ కేంద్రం మనకిప్పుడుంది

1975 లో నిర్మాణ రంగంలోని కర్తవ్యాలను వివరిస్తూ గిరిప్రసాద్ యిలా చెప్పారు

1975 లో మనం మరో 20000 మంది సభ్యులను సునాయాసంగా చేర్చి ప్రాథమిక శాఖల సంఖ్యను అదనంగా మరో 1000 పెంచగలం

విజయవాడలో జనవరి ఫిబ్రవరిలో పార్టీ అఖిలభారత మహాసభ నాటికి 10 వేలమంది వలంటీర్లను తయారుచేయడం మన లక్ష్యం కావాలి

ద్విగుణీకృతమైన ప్రజాసంఘాల పాత్ర గురించి ప్రజా పోరాటాలు తీసుకుంటున్న రాజకీయ స్వభావాన్ని గిరిప్రసాద్ నొక్కి చెప్పారు. ప్రజాసంఘాలు మరింత బాగా పనిచేసి, విస్తృతమైన సభ్యత్వంతో మరింత శక్తివంతంగా, బలీయంగా రూపొందాలన్నారు

బలహీనతలు

నిర్మాణ బలహీనతలగురించి గిరిప్రసాద్ నిర్మొహమాటంగా మాట్లాడారు.

దశాబ్దం క్రితం పార్టీ చీలికకు ముందు ప్రజానీకంలో మనకున్న ప్రతిష్టను మళ్ళీ పొందడానికి బలహీనతలను అధిగమించాలి. రాష్ట్రంలోని రాజకీయ జీవనాన్ని నాయకత్వానికి మళ్ళించడానికి కూడా మనం నిర్మాణ బలహీనతలను అధిగమించాలి

సజీవ ప్రచారం, ఆందోళన

70 శాతం నిరక్షరాస్యత ఉన్న విస్తారమైన ఈ రాష్ట్రంలో దృశ్య, శ్రవ్య సాధనాలే ప్రజలతో సంబంధాలకు ప్రధాన మార్గాలుగా ఉన్నాయి

అందుచేత మనం మరిన్ని బహిరంగ సభలుజరపాలి మనప్రసంగాలు ప్రచారాందోళన సజీవంగా ఉండాలి మనప్రజల రాజకీయ జీవనంలో అభ్యుదయ రచయితలు, ప్రజానాట్యమండలి నా నాటికి మరింత పెద్దపాత్ర వహించగలవు

అక్షరాస్యులైన వారికి కూడా వ్రాతపూర్వకంగా ప్రచారం అందించడంలోకూడా మనం చాలా వెనకబడి ఉన్నాం. ప్రజాతంత్ర వ్యతిరేక, కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం గుత్త పత్రికల ద్వారా విస్తృత ప్రజానీకానికి వెళుతోంది. అదే సమయంలో మన ప్రచారం తగినంతగా వారికి అందటంలేదు. విశాలాంధ్ర, పార్టీ పత్రికల అమ్మకాల పెంపు అవసరాన్ని ఇది సూచిస్తోంది

సుదూర గ్రామీణప్రాంతాలకు చేరేందుకు రాజకీయ వారపత్రిక అవసరం ఎంతైనా ఉంది 1975 లో పార్టీ అలాంటి వారపత్రికను ప్రారంభించాలి

పార్టీ సభ్యులకు సిద్ధాంత సమాచారాన్ని అంతర్జాతీయ సైద్ధాంతిక వార్తలను అందించేందుకు ఒక సైద్ధాంతిక మాసపత్రిక అత్యవసరం. త్వరలోనే అది వెలువడుతుంది. పార్టీకి ఒక శాశ్వత పార్టీ పాఠశాల చాలాఅవసరం. దానికి కావలసినవిన్యాసాన్ని పార్టీ ఏర్పరచింది. వివిధ స్థాయిలలో పార్టీ కార్యకర్తలకు రాజకీయ సైద్ధాంతిక విద్యను అది యిస్తుంది. పార్టీ ఉపసంఘాలు, వివిధ డిపార్టుమెంటులు గణనీయమైన కృషి చేశాయి. కానీ వాటిని యింకా పటిష్ఠం చేయవలసిన అవసరముంది. వాని పని విధానంలో మార్పుతెచ్చేందుకై ప్రదేశ్ కార్యవర్గం మరింత శ్రద్ధను యికముందు చూపుతుంది

పార్టీ నిర్మాణ గొలుసులో ప్రధానమైన లింకు జిల్లా సమితులు అని శ్రీ గిరిప్రసాద్ నొక్కి చెప్పారు. జిల్లా కేంద్రాలు బలహీనంగా వున్నాయి. రామన్న కాలంలో జిల్లాలలో, అన్నివర్గాల ప్రజల పోరాటాలకు రాజకీయ నిర్మాణ నాయకత్వం వహించేందుకు ప్రతిఘాతకశక్తులను ఎదుర్కొనేందుకుగాను జిల్లా సమితుల కేంద్రాలను పటిష్ఠం చేయాలి

పార్టీ 50 వ వార్షికోత్సవం

కార్మికవర్గ పునాది గల పట్టణం కాన్పూరులో 1925 లో మొదటి మహాసభ జరుపుకున్న పార్టీ 1975 డిసెంబరు 26 న తన 50 వ వార్షికోత్సవం జరుపుకోబోతున్నదని శ్రీ గిరిప్రసాద్ ప్రకటించారు

మనజీవితంలో మహత్తర ఘటనగా ఆ మహాసభకు గౌరవం యిచ్చి జయప్రదం చేయాలి. ఆ మహాసభలో బలహీనతలన్నింటినీ బద్దలుకొట్టి అత్యంత బాధ్యతాయుతంగా పార్టీ నిర్మాణాన్ని శక్తివంతం చేసుకొనేందుకు పురోగమించాలి అన్నారు.

సాధారణ చర్చలు ముగింపు

చంద్రంనగర్ (విశాఖపట్టణం) నవంబరు 29

ముసాయిదా రాజకీయ తీర్మానం నిర్మాణ నివేదికపై సాధారణ చర్చ ముగిసింది. రెండు ముసాయిదాలను సవరంగా పరిశీలించే నిమిత్తం నేటి ఉదయం మహాసభ రెండు కమిషన్‌లను ఏర్పాటు చేసింది

నిర్మాణ నివేదికపై నిన్న జరిగిన చర్చలో శ్రీయుతులు వి హెచ్ వెంకట్రామారావు పి క్రిష్ణమూర్తి యం కాశీదాస్, వై విజయకుమార్, పూల సుబ్బయ్య బి వి సున్నం, పి శ్రీరాములు శ్రీమతి జి సరళాదేవి జి సాంబశివరావు, వరకాల పట్టాభిరామారావు వి ఎ రామచంద్రారెడ్డి, వి ప్రభాకర చౌదరి, ఎ, పెంటయ్య, కె ప్రతాప్‌రెడ్డి, కె వి నాగిరెడ్డి వెంగం నాయుడు, రామనరసింహారావు, జి నాగేశ్వరరావు జి మల్లారెడ్డి యన్ శ్రీహరిరావు కె రామకోటయ్య వి రామశర్మ రవి, సుధాకర్ రెడ్డి కుమారి ప్రేమ్‌పావని, జి యల్లమందారెడ్డి అంజనేయులు, కె గోపాలరావు, స్టాలిన్‌బాబు అర్ సుందర్‌రావు, నల్లూరి వెంకటేశ్వర్లు, జి సూర్యం, శ్రీమతి జోస్యభట్ల సుబ్బమ్మ, వి గంగాధరరావులు పాల్గొన్నారు

గురువారంనాడు రాత్రి రాజకీయ తీర్మానంపై కొనసాగిన చర్చలలో శ్రీయుతులు వై వి కృష్ణారావు ఖాజామొయినుద్దీన్ పి. నాగేశ్వరరావు పి వి. శివం, శ్రీరామ్ రాజా పంకా సత్యనారాయణ కె సుబ్బారావు పి శ్రీరామమూర్తి మహమ్మద్ జోస్యభట్ల సత్యనారాయణ, ముక్కపూడి సూర్యనారాయణలు పాల్గొన్నారు.

హైదరాబాద్ జట్టుచే 278 పరుగులకు డిక్లేర్

ఆంధ్రజట్టుచే 1 వికెట్ నష్టానికి 22 పరుగులు

విజయవాడ నవంబరు 30

ఆంధ్ర, హైదరాబాద్ జట్లమధ్య నేడిక్కడ ప్రారంభమైన రంజీ ట్రోఫీ క్రికెట్ మాచ్‌లో నేడు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర జట్టు 1 వికెట్ నష్టానికి 22 పరుగులు చేసింది. అంతకుముందు హైదరాబాద్ జట్టు టీ విరామ సమయం తర్వాత గంటకు 8 వికెట్ల నష్టానికి 278 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

హైదరాబాద్ జట్టు కెప్టెన్ జయసింహ సెంచరీ ఎం వి నరసింహారావు 83 పరుగులు చేయడం నేటి ఆటలో విశేషం

ప్రారంభంలో జిల్లాకలెక్టరు శ్రీ కె ఆర్ జగోపాల్‌కు రెండు జట్లలోని క్రీడాకారులను కెప్టెన్‌లు జయసింహ, రాంప్రసాద్‌లు పరిచయంచేశారు

భారతజట్టు కెప్టెన్‌గా గవాస్కర్

జైపూర్, నవంబరు 30

న్యూఢిల్లీలో డిసెంబరు 11 నుండి ప్రారంభం కానున్న రెండవ టెస్ట్ పోటీలో పాల్గొనే భారత జట్టుకు సునీల్ గవాస్కర్ నాయకత్వం వహిస్తారు. బెంగుళూరు టెస్టులో పటౌడీ చేతికి దెబ్బతగిలిన విషయం పాఠకులకు విదితమే. ఆయన ఇంకా కోలుకోలేదు

క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యదర్శి శ్రీ యం. వి. చాంద్ గాడ్కర్ పై విషయాన్ని తెలిపారు. గవాస్కర్‌ను కెప్టెన్‌గా బోర్డు ఏకగ్రీవంగా నిర్ణయించిందనిఅన్నారు

వెస్టిండీస్‌చే డిక్లేర్

జైపూర్ నవంబరు 30

వెస్టిండీస్ ప్రెసిడెంట్సు XI జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడురోజుల క్రికెట్‌పోటీలో నేడు ఆట ముగిసేసమయానికి ప్రెసిడెంట్స్ జట్టు వికెట్ నష్టంలేకుండా 22 పరుగులు చేసింది. అంతకుముందు ఆట ముగియటానికి అర్ధగంటముందుగా వెస్టిండీస్‌జట్టు 9 వికెట్లకు 228 పరుగులు చేసి డిక్లేర్ చేసింది.

ఆదర్శం

(1 వ పేజీ తిరువాయి)

ప్రాంత జె పి నిర్వాక (ప్రతిఘాత దాడికి వ్యతిరేకంగాజయప్రదమైనపోరాటం ఇవన్నీ ఒక విషయాన్ని సుస్పష్టం చేస్తున్నాయి

ఏమంటే మన పార్టీ అన్ని రకాల పోరాట రూపాలను అవలంబించుకోవాలి

బలీయమైన స్వంత ప్రజా పునాది ఉండాలి. అట్టడుగున ఉన్న జన శ్రేణుల్లోకి లోతుగా వెళ్ళాలి

సరైన ఐక్య సంఘటన పంథా ఉండాలి. సాధ్యమైనంత మంది మిత్రులను కూడగట్టి శత్రువును ఒంటరి చేయాలి

సూత్రబద్ధమైన వైఖరికి అచ్చితంగా కట్టుబడి పట్టువిడుపులున్న ఎత్తుగడలు అవలంబించాలి. శరవేగంతో మారుతున్న పరిస్థితికి అనుగుణంగా మసలుకుంటూ [illegible]

సైద్ధాంతిక వర్గ పోరాటం

సైద్ధాంతిక వర్గ పోరాటానికున్న గొప్ప ప్రాధాన్యతను మోహిత్ నొక్కి చెప్పారు : ఇది కేవలం పార్టీ విద్యకే పరిమితమై ఉండకూడదు అది మార్క్సిజం - లెనినిజం ప్రచారాందోళనరూపాన్నిసంతరించుకోవాలి

మనపార్టీ సభ్యుల వ్యక్తిగత ప్రతిభ ప్రదర్శనపై ఆధారపడి ప్రజలు మన పార్టీపై అభిప్రాయం ఏర్పరచుకుంటారు

ఈ విషయంలో సోదర పార్టీల అనుభవాన్ని అతరలలో పెడదాం "ఒక కమ్యూనిస్టు ఎక్కడ ఉంటే పార్టీ కూడా అక్కడ వుంది అని ఈ అనుభవం చెబుతోంది

మనందరమూ పార్టీ హోల్ టైమర్లం కాలేము కావక్కరలేదు కూడా కానీ మనందరము హోల్‌టైమ్ కమ్యూనిస్టులుగానే వుండాం. మనం ఎక్కడ వున్నసరే కమ్యూనిస్టులమే ఏమి చేసినా సరే కమ్యూనిస్టులమే.

విశేషాలు

(1 వ పేజీ తిరువాయి)

సమాజ స్థాపనకు కదిలిరండి" అని తదితర వినాదాలు గల బ్యానర్లు కట్టారు.

* * *

వరంగల్‌కు చెందిన శ్రీమతి యం కమలమ్మ సైసై గోపాలరెడ్డి అనే పాట, శ్రీ ఏటుకూరి ప్రసాద్ మావో మావో మావో, మా కొంప ముంచి నావో" అనే పాటను వరంగల్‌కు చెందిన శ్రీ యాదగిరి, కుమారి పద్మలు ఎవరిదీ ఎక్కువ కులమూ, ఎవరిదీ తక్కువ కులమూ అనే పాట యింకా డి అప్పారావు, కర్మము పాడిన పాట ప్రతినిధులను ఉత్తేజ పరిచాయి.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె.ఎస్. సైని
M A Ms (పంజాబ్)
స్త్రీ పురుషుల సంతాన ప్రాప్తి విషయాల్లో స్పెషలిస్టు
మా సలహాద్వారా దేశం అంతటా సంతానంలేని వేల జంటలు లాభపడిరి స్త్రీలకు చికిత్సలో వారికి లేడీ డాక్టరు చంపావైనీ, మరియు నర్సులు సాయపడుతున్నారు మీ పట్టణంలో మమ్ములను సంప్రదించి ఈ అవకాశం ఉపయోగించుకోండి
కార్యక్రమం
నెల్లూరు
లాడ్జ్ నెం 28/445, సహా పేట, మద్రాసు బస్‌స్టాండు వద్ద నెల్లూరు-1
29-11-74 నుండి 8-12-74
7-1-75 నుండి 16-1-75
హైదరాబాద్
కాం॥ శ్రీనివాస నిలయము హబ్‌సిగూడ, సికింద్రాబాద్, ఉప్పల్ రోడ్ ఎర్వే ఆఫ్ ఇండియా ట్రావెలో లేదా యన్ జి ఆర్ ఐ కాలనీ బసరూట్లు 18 సికింద్రాబాదు రైల్వే స్టేషన్ 32 కోటినుండి అర్ ఆర్ లాడ్స్
12-12-74 నుండి 21-12-74
30-1-75 నుండి 10-2-75
విజయవాడ
శ్రీ రాజరాజేశ్వరి నిలయం, పోస్టాఫీస్ రోడ్, రామచంద్రనగర్, మేరిస్టెల్లా స్త్రీల కళాశాలకు ఎదురుగా ఎటమట, విజయవాడ-8
25-12-74 నుండి 4-1-75
13-2-75 నుండి 22-2-75
ఢిల్లీ (HO)
20 బి ప్రహ్లాద్‌మార్కెట్, కరోల్‌బాగ్, ఢిల్లీ-5, ఫోన్ 565132
19-1-75 నుండి 27-1-75
18-4-75 నుండి 26-4-75
పనివేళలు ఉ॥ 10 నుండి సా॥ 4
అన్నికేంద్రాలయందు ఆదివారాలుకూడా చూడబడును
PRAVIN INDAL

ఉచితం ఉచితం॥ ఉచితం॥॥
తెల్లమచ్చలు
మా ప్రఖ్యాత ఔషధం మూడు రోజులలోనే మచ్చల రంగును మార్చివేసి మామూలు చర్మము యొక్క రంగుకు మార్చివేయును. పై పూత మందు ప్రచారంకోసం ఉచితంగా ఇవ్వబడును
Nagina Chikitsalaya (NT)
P O Katri Sarai (Gaya)

హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసరకాలమందు సంతృప్తి లేకపోవుట, నపుంసకత్వము, హెర్నియా ధర్మవ్యాధులు ఆపరేషన్‌ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డి), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండా రండి. డా॥ దేవర, ఫోన్: 551, మార్వాడీ గుడివద్ద, తెనాలి బ్రాంచి: 9బి, కెనాటీస్ట్రీట్, మద్రాసు-17

నోటీసు

1962 ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల చట్టం క్రింద 1956 భారత కంపెనీల చట్టం 23వ సెక్షన్ ప్రకారము యీ దిగువ పేర్కొన్న వ్యక్తులు ప్రెసిడెంట్లుగా మరియు చీఫ్ ప్రమోటర్లుగా తమ పేర్ల ఎదురుగా పేర్కొన్న అసోసియేషన్లను పరిమిత లయబిలిటీతో పేరు కు చివర "లిమిటెడ్" '(ప్రయివేట్ లిమిటెడ్" పదములు లేకుండా రిజిస్టర్ చేసేందుకు లైసెన్సులకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ కంపెనీల రిజిస్ట్రారు హైదరాబాద్‌వారిద్వారా దరఖాస్తులు పెట్టుకున్నారు. ఖాదీ గ్రామీణ పరిశ్రమలు నెలకొల్పుట, సాంఘిక సేవ చేయుట సమానవకాశ కల్పనద్వారా సర్వోదయ సమాజ స్థాపనకు పాటుపడుట సదరు సంస్థల ప్రమాణకయుములు వాటి మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ఆయా సంస్థల యీ దిగువ చిరునామాలలో చూచుకొనవచ్చు. పై దరఖాస్తుల విషయములో ఆక్షేపణలున్న వ్యక్తులు, కంపెనీలు అసోసియేషన్లు తమ ఆక్షేపణలను నేటినుండి 30 రోజులలోగా హైదరాబాద్‌లోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమశాఖ డిప్యూటీకార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ వ్యాపారేతర కంపెనీల రిజిస్ట్రారు 4 1-358 హనుమాన్ టేకిడి, హైదరాబాదు-1 అను చిరునామాలో లేఖలద్వారా తెలుపుకొనవలయును

1 యస నర్సయ్య అశోకా ముంగ కూరు ఖైర్ ఇండస్ట్రీస్ గంభీరావ్‌పేట (గ్రా అండ్ పో), సిరిసిల్ల (తా), కరీంనగర్ (జి) 2 సింహాద్రి జీవ మన్మథరావు, శ్రీ జీవ మన్మథ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్ వందల్లపల్లి (గ్రా అండ్ పో) చీరాల (తా) ప్రకాశం జిల్లా 3 కె వి యస్ ప్రసాదరావు, మాధవధర ఫర్నిచర్ ఇండస్ట్రీస్, విశాఖపట్నం-4 4 పాలగుల్ల మహాన్‌రెడ్డి, పాలుగుల్ల విలేజి ఇండస్ట్రీస్‌అసోసియేషన్ దుగ్గాస్ట్రీట్ గిద్దలూరు (పో అండ్ తా), ప్రకాశం జిల్లా 5 వరూధి ఖాజముద్దీన్, లార్డ్స్ ఇండస్ట్రీస్, 27-4 81 మెయిన్ రోడ్, విశాఖపట్నం 6 పట్వారి షామ్‌రావు న్యూటౌన్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ 7 అడ్డగార్ల వెంకట రమణారావు రాజా మహేంద్రసోప్‌ఇండస్ట్రీస్, 10 7-40 పోర్టుగేట్, రాజమండ్రి 1 తూర్పుగోదావరి (జిల్లా) 8 అనంతరెడ్డి కొనగాట్‌పల్లి లక్ష్మీవిలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, కొనగాటిపల్లి (గ్రా), హసీంపాడ (పో), మహబూబ్‌నగర్ (తా అండ్ జి) 9 సుంకర సత్యనారాయణమూర్తి శ్రీనాగవెంకటరమణ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ ర్యాలి (పో), కొత్తపేట (తా) తూర్పు గోదావరి (జి) 10 యండి హవ్వన్ హెచ్ ఎస్ ఎం ఇండస్ట్రీస్, 1 4 323, బోలక్‌పూర్ హైదరాబాద్ 48 11 తల్లూరు రంగనాథం శ్రీ తల్లూరు రంగనాథ విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్ 16/99 అత్తిలోడ అగ్రహారం నెల్లూరు 12 గూడ నాగన్న, శివకుమారి లైమ్ అండ్ బ్రిక్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, చెరుకూరు (గ్రా అండ పో) కల్వకుర్తి (తా) మహబూబ్‌నగర్ (జి, 13 ఎన్ శివరామబ్రహ్మం శ్రీ దావులూరి వేణుగోపాల విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ దావులూర్ (పో), తెనాలి(తా) గుంటూరు జి)14 గానుపల్లి జాన్ వెస్లీ రాజా టాన్నింగ్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, చింతపల్లి (పో) సత్తెనపల్లి (తా) గుంటూరు (జి) 15 శ్రీమంతుల క్రిష్ణ, శ్రీమంతుల దాబు విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్, 2 90 కొత్తపేట హైదరాబాద్-500035 16 పుల్లెశ్వర్ మాత్యూస్, ది ఫిలేమోన్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ మైసారం (పో), వయా, మంకల్ ఇబ్రహీంపట్నం (తా), హైదరాబాద్ (జి) 17 తమ్మినేని వెంకట నారమ్మ, తమ్మినేని విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ ఇం నెం 16-[illegible]-683, దబీర్‌పుర, హైదరాబాద్ 24 18 పి హెచ్ వరనారెడ్డి సూర్యపేట్ విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ కారేడు (గ్రా అండ్ పో), వయా ఉలవపాడు, కందుకూరి (తా) ప్రకాశం (జి), 19 మరవరం నారాయణరెడ్డి మరవరం విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ తింకపల్లి (గ్రా) మునగాల (పో) అలంపూర్ (తా) మహబూబ్‌నగర్ (జి) 20 గిడిమాతం దేవమ్మ, మూసాపేట మహిళా విలేజి ఇండస్ట్రీస్ అసోసియేషన్ మూసాపేట (పో) మహబూబ్‌నగర్ (జి), 21 కాలోజి చంద్రమౌళి కాలోజి విలేజి యిండస్ట్రీస్ అసోసియేషన్ కనపర్తి (పో అండ్ తా) మహబూబ్‌నగర్ (జి).

"జీవితాశయం"లో లీలారాణి, కృష్ణంరాజు, శ్రీధర్.

చిత్ర సమీక్షలు:

"జీవితాశయం"

పైకిమాత్రమే మంచిగా, అందంగా కనిపించే రూపం వెనుక తీయని నుతి మెత్తని మాటల వెనక వికృత రూపాలు, తేనెపూసిన కత్తులూ వుంటాయి అలాగే పైకి కఠినంగా, కర్కశంగా కనిపించే రూపం వెనుక, ముక్కుసూటి మాటలవెనక నిష్కల్మష హృదయాలూ వుంటాయి ఇది తెలుసుకోలేనపుడు ఊహించిన ఆశయాలు తల్లక్రిందులున్న ఆశలు తారుమారవుతాయి వసగిరి ప్రొడక్షన్స్ జీవితాశయం చిత్ర కథ సారాంశం యిదే

జీవితం తప్పుమార్గంపట్టి దొంగరవాణా జార్లకు కొడైన లారీ డ్రైవరు (రంగారావు) భార్య ఆవేశనకు మనసు మార్చుకొని మంచిగా జీవితం సాగించాలనుకున్నాడు పెద్దమనిషిలా, దయామయునిగా పోజుపెట్టిన (నాగభూషణం) వాడిని తేనె పూసిన కత్తిఅని మోసాలకు మారుపేరని తెలుసుకోలేక ఆశ్రయించాడు అలాగేఅందం, ఐశ్వర్యం అన్నీ వున్న రూపవతి జయంతి) మంచికి, మనసుకు తావేలేని ఆ దుర్మార్గుని పైపై హంగుల మాటల వలలోపడింది వలచింది పెళ్ళికి తయారైంది. కానీ పెళ్ళి పీటలమీదే వాడి బ్రతుకు బైటపడింది దాంతో ఆమె మనసు ముక్కచెక్కలైంది.

సుగుణాలమీదనే జీవితం నిలిపికోవాలని మంచిగా బ్రతకాలనుకున్న లారీ డ్రైవరుకు జీవితాశయం మరొక మార్గం పట్టింది ఆ దుర్మార్గుడి అఘాయిత్యానికి బలైపోయిందనుకున్న తనబిడ్డ రూపాన్ని తనసంతోషం తెగొట్టి తనకు ఆకలితీర్చిన ఒక పసివాడిలో చూచుకుంటూ పరోక్షంగా వాడిని చదివించి పెద్దజేశాడు వాడి అఘాయిత్యానికి బలైపోయిందనుకున్న తనబిడ్డ రూపాదేవి దగ్గర పెరిగి పెద్దదైందని తెలుసుకొని రూపాదేవిని పొందలేకపోయిన ఆ దుర్మార్గుడు తన కొడుకుకు ఆమె దగర పెరిగిన తనకూతుర్ని పెళ్ళిచేసి ఆమె ఆస్తి కాజెయ్యాలని కుట్రపన్నాడని తెలుసుకొని ఉగ్రుడయ్యాడు

కానీ పెళ్ళి ఆ దుర్మార్గుడి కొడుకుతోనే జరుగుతుందని నిశ్చయించిన రూప ఆదుర్మార్గుడి అసలు స్వరూపం తాను అవమానింపబడిన పెళ్ళి పీటలమీదే బైటపెట్టి తన కసి తీర్చుకుంది కథ సుఖాంతం—

లారీ డ్రైవరుగా కీ॥ శే॥ ఎస్వీ రంగారావు చివరి ఎలుపైన మెరుపు యీ చిత్రం పేరు నిలుపుకున్నాడు సహజమైన తన స్థానాన్ని పటిష్టం చేసుకున్నాడు నాగభూషణం యీ చిత్రానికి మరో పెట్టుబడి రూపగా జయంతి అపురూపంగా నటించింది హీరో హీరోయిన్‌లుగా కృష్ణంరాజు, విజయ నిర్మల నటించారు కుర్ర విలన్‌గా గిరిబాబు లాయర్‌గా రావి కొండలరావు తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకులు కమలాకర కామేశ్వరరావు సంగీతం: ఎస్ రాజేశ్వరరావు ఆంధ్రలో విజయ పిక్చర్స్‌వారు విడుదల చేసిన యీ చిత్ర నిర్మాతలు: వై నరసింహస్వామి కె ఉసవీరప్ప

—వీరా



చిన్ననాటి కలలు లో రమాప్రభ, కృష్ణంరాజు

"కరుణ"

శ్రీ దూండీ ప్రప్రథమంగా దర్శకత్వం వహిస్తోన్న త్రిమూర్తి ప్రొడక్షన్స్ వారి రెండవ చిత్రానికి కరుణ అని పేరు పెట్టారు ఎన్నో జయవంతమయిన చిత్రాలనందించిన శ్రీ దూండీ పరిశ్రమలో తన చిన్న రెండు దశాబ్దాల అనుభవంతో ప్రేక్షకులు ఆదరించే ఉత్తమ చిత్రంగా మరొక మరుపురాని కథగా కరుణను రూపొందించారు ఈ మధ్యనే ఈ చిత్రం షూటింగ్ ముగిసింది ప్రస్తుతం రీరికార్డింగ్ జరుగుతోంది.

తెలుగు మహిళాలోకాన్ని మేలుకొలిపే విప్లవవనిత కరుణ'గా తెలుగువారి మేటి నాయికి వాణిశ్రీ కనిపిస్తారు

హీరో కృష్ణ నటజీవితానికి రాజమార్గం వేసిన శ్రీ దూండీ ఈ చిత్రంలో కృష్ణని రెండు విభిన్న భూమికలతో పరిచయం చేస్తున్నారు పరస్పర విరుద్ధ మనస్తత్వాలు గల వ్యక్తులుగా కృష్ణ నటించడము ఆ రెండు పాత్రలమధ్య జరిగే సంఘర్షణతో కథ నడవడం ఈ చిత్రంలో విశేషం

కృష్ణ రెండు పాత్రలు ధరించడము ఒక విశేషమయితే ఆ రెండు పాత్రలు పాటతో మాట్లాడుకోవడం' మరొక విశేషం ఈ సన్నివేశంలో తాను ప్రేమించిన అమ్మాయి గురించి వివరించి, ఆమెనే వరిస్తానని ఒక కృష్ణ - ఇంకొక కృష్ణకు చెప్పడం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించే విధంగా చిత్రీకరించబడింది

హైదరాబాద్ సారథి స్టూడియోలో పూర్తిగా చిత్రీకరించబడిన కరుణలో ఔట్‌డోర్ సన్నివేశాలుకూడా ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరించబడినవే

రచన: కె రామలక్ష్మి, సంగీతం: చక్రవర్తి ఛాయ: దేవరాజ్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: దూండీ నిర్మాతలు: జి సాంబశివరావు, పి దాట్టి, విడుదల: శ్రీపిలింస్

హాత్‌కి సఫాయ్

తల్లి మరణానంతరం వేరైపోయి, బొంబాయి చేరిన ఒకడు స్మగ్లర్‌గాను, మరొకడు జేబుదొంగగాను పెరిగి, చివరకు కాలిని అనే కోటీశ్వరుని కుమార్తెను ప్రేమించి బద్ధవైరులై పోరాడుతున్న ఇద్దరన్నదమ్ములుగా రణధీర్ కపూర్, వినోద్‌ఖన్నా హేమమాలిని నిమీగర్మెర్, సత్యేంద్రకప్పు రంజిత్ ప్రభృతులు నటించిన పుష్పా పిక్చర్స్ వారి ప్యూజికలర్ సస్పెన్స్ భయం చిత్ర మిది ప్రకాష్ మెహ్రా డైరెక్టు చేసిన యీ చిత్రానికి కల్యాణ్‌జీ-ఆనంద్‌జీ సంగీత దర్శకులు శ్రీ వెంకటరమణా పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో డిసెంబరులో విడుదల

సినిమా

చోర్ చోర్

హత్య జరిగింది హతుడు చోర్, చోర్ అని అరిచాడు అంతా అయిపోయింది హంతకుని వెంట హతుని కొడుకు అంటే విలన్ వెంట హీరో ఎద్దారు వరుసగా కథ మొదలు

హతుని కొడుకుబ్యాంకు మేనేజరు-కుర్రవాడు పైగాహీరోఅంటకన్నా అతనువిజయానంద్ ఒంటరివాడు-గెస్టుహౌస్‌లో అందరిలో ఒకడయ్యాడు ఆ గెస్టుహౌస్ పనిమనిషి కూతురు ఒక బట్టలషాపులో ఉద్యోగి- దారిలో కాలినడకలో వున్న ఆ అమ్మాయికి కారులో పోయే యీ మేనేజరబ్బాయి తోడయ్యాడు. మనసుల్లో గుసగుసలు ప్రారంభమయ్యాయి కలిసి తిరుగుతూ షికారు వెళతాడు. ఆ అబ్బాయి డ్యూయెట్ పాడదు ఆ అమ్మాయినా డ్యూయెట్ మొదలెట్టదు ఇంతకీ ఆ హంతకుణ్ణి పట్టుకోవటమెలాగా అనేసేమో వాళ్ళ అలోచన

మొత్తంమీద ప్రయత్నాలు ప్రారంభించారు కానీ హంతకుడు వీళ్ళకు మిత్రుడులాగే, ఆప్తుడులాగే తిరుగుతున్నాడు చివరకు ఆ బ్యాంకులో డబ్బు గూడా దోచుకున్నాడు ఇంకేముంది అసలు ఆ నేరం కూడా వీళ్ళమీదే పెట్టాలని వాడి ప్రయత్నం - మళ్ళి హత్యలు జరిగాయి మొత్తంమీద క్లైమాక్స్‌లో స్టంటు కూడా చేయకుండానే హంతకుణ్ణి పట్టేశాడు

డ్యూయెట్లు లేకుండా ప్రేక్షకులకు సస్పెన్స్ లేకుండా కథను సస్పెన్స్‌తో పటుగా నడిపించటం యీ చిత్రంలో ఓ గొప్ప ప్రయోగం

విజయానంద్ సూరజ్ సనీతతో కలిసి కథ స్క్రీన్‌ప్లే మాటలు - యిన్నింట ప్రతిభ చూపడమే గాక లీనాచందావర్కర్‌తో కలిసి కథా నాయకుడిగా స్టయిల్‌గా నటించిన చిత్రం నవకేతన్ ఎంటర్ ప్రైజెస్ చోర్ చోర్ —

లీనాచందావర్కర్ డ్యూయెట్ పాడక పోయినా శృంగార సంగీతం వినిపిస్తూనే మురిపిస్తుంది ఇంకా రంజన్ శెరాబ్ దులారీ, శసోముఖర్జీ ఇఫ్తేకర్ కూడా నటించిన యీ చిత్రానికి దర్శకుడు ప్రేమ్‌ప్రకాష్ తిరుమల ఎంటర్ ప్రైజెస్‌వారు విడుదల చేశారు.

విజయవాడలో
తిరుమల ఎంటర్ ప్రైజెస్

ఈ 'చోర్ చోర్' చిత్రం విడుదల సందర్భంగా అలంకార్ థియేటర్ పైన తిరుమల ఎంటర్ ప్రైజెస్‌వారు పత్రికల వారితో చిన్న యిష్టాగోష్ఠి ఏర్పాటు చేశారు శ్రీ వెనర్ల అధ్యక్షత వహించారు తిరుమల ఎంటర్ ప్రైజెస్ శ్రీ ఎస్ కృష్ణ తరపున శ్రీ మల్లారావు స్వాగతం చెప్పారు

ఈ సంస్థ తరపున చోర్‌చోర్ విడుదలకు సిద్ధంగా వున్న చిత్రం యిప్పటికింకా తయారవుతున్న చిత్రాలు 7 బుకింగ్ సిద్ధంగా వున్న చిత్రాలు 18 వున్నట్లు తెలిపారు.

భాగస్తులు లో అల్లు రామలింగయ్య, నాగభూషణం

అంత్యాక్షరీ పాటల పోటీలు
అమ్మమనసు విడుదల సందర్భంగా

"అంత్యాక్షరీ పాటల పోటీలంటే ఇంత బాగుంటాయని ఇంతమంది యువతీ యువకులను ఆకర్షిస్తాయని బాలబాలికలు కూడా పాల్గొంటారని ఇంత అద్భుతంగా పాడుతారని నాకు తెలియదు నాకు చాలా ఆనందంగా వుంది అన్నారు శ్రీ కె విశ్వనాథ్ అమ్మ మనసు చిత్రం విడుదల సందర్భంగా 24 11 74 సా 4 గం లకు విజయవాడ మధు గార్డెన్స్‌లో జరిగిన అంత్యాక్షరీ పాటల పోటీ ప్రదర్శనకు అమ్మమనసు చిత్రనిర్మాత శ్రీ జి వి ఎస్ రాజు దర్శకుడు శ్రీ కె విశ్వనాథ్ మరియు ప్రముఖ రచయిత్రులు శ్రీ మతి రామలక్ష్మి అరుద్ర, శ్రీ మతి వాసిరెడ్డి సీతాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

అంత్యాక్షరీ పాటల పోటీ ప్రదర్శన తిలకించడానికి వెయ్యి మంది ప్రేక్షకులు వచ్చేశారు పోటీలో 80 మంది పాల్గొనగా 21 మంది ఫైనల్స్‌కుఎన్నికైనారు దాదాపు 4 గంటల కాలంలో జరిగిన యీ పోటీలో 420 పాటలు పాడారు

శ్రీమతి రామలక్ష్మి అరుద్ర మాట్లాడుతూ ఇలాంటి పోటీలను సినిమా పాటలు రచించే కవులుచూస్తే బాగుంటుంది అని అన్నారు విజయలక్ష్మి మూవీస్‌వారు బహూకరించిన బహుమతులను విజేతలకు శ్రీ తుర్లపాటి కుటుంబరావు అందజేశారు ఈ పోటీకి శ్రీ ఎస్‌వి జగన్నాథాచార్యులు (ఆకాశవాణి) శ్రీ పి సూర్యారావు (మ్యూజిక్ కాలేజి) న్యాయ నిర్ణేతలు

కుమారి బి విజయసుజాత బేబీ అనంతలక్ష్మి ప్రథమ, ద్వితీయ బహుమతి అందుకొన్నారు పి మేరీ హాలెస్‌రాణి యు బి. శైలజ జి వి పద్మారావు యు రమాకృష్ణ బాసు తృతీయ బహుమతు లందుకొన్నారు మరి 12 మందికి కన్సొలేషన్ బహుమతులు యివ్వబడ్డాయి

వన్యజీవిత ఫోటో ప్రదర్శన

విజయవాడ మొగల్‌రాజపురం, మధు కుటీర్‌లో 24 11 74 ఆదివారం సాయంత్రం 4 గంటలకు శ్రీ నటరాజన్ తీసిన వన్య జీవిత ఫొటో ప్రదర్శన (కొండపల్లి అడవులు)కు అమ్మమనసు చిత్ర నిర్మాత శ్రీ జి వి యస్ రాజు దర్శకుడు శ్రీ కె విశ్వనాథ్ ముఖ్య అతిథులు వచ్చేశారు

కొండపల్లి అడవులు

విజయవాడకు 14 మైళ్ళ దూరంలో గల కొండపల్లి అడవులు 70 చ మైళ్ళ విస్తీర్ణంతో పలువిధములైన వృక్ష మూలికా సంపదలతో ప్రకృతి రమణీయ దృశ్యాలతో వన్యజీవ ఆకర్షణలతో అలరారుచున్నవి ప్రపంచ ఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలు ఈ అడవులలో పెరిగే వృక్షములనుండి రూపొందించబడుతున్నాయి ఇందులో 2 3 డాక్ బంగళాలు కూడా వున్నాయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 7 లక్షల వ్యయంతో యీ అడవులనుఇంకా అభివృద్ధిపరచడానికి ప్రయత్నిస్తోంది ఇటువంటి రమణీయ వన్యప్రాంతం కొండపల్లి అడవులు చలన చిత్ర నిర్మాణానికి ఎంతో అనుకూలమైనది.

"తిరుగుబాటు వీరుడు"లో జయలలిత"

జాతీయ సమైక్యతా చలన చిత్రోత్సవం

విజయవాడ ఫిలిం సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నుండి జాతీయ సమైక్యతా చలన చిత్రోత్సవం జరగనుంది

1 నుండి ప్రతి ఆదివారం మొత్తం ఆరు చిత్రాలు ప్రదర్శిస్తారు. అవి: ఎడకల్లుగుడ్డమేలె (కన్నడ), గాయత్రి (మలయాళం) సువర్ణరేఖ (బెంగాలీ), గరమ్‌హవా (హిందీ), దిక్కట్రపార్వతి (తమిళం), శాంతతా కోర్ట్ చాలూ ఆహే (మరాఠి) ఈ చిత్రాలు వెంకటేశ్వర (ఎ. సి) లోనూ శేష్‌మహల్‌లోనూ ప్రదర్శింపబడుతాయి

బ్యానర్ల తయారీలో కొత్త పద్ధతి

ఇటీవల కాలంలో రంగులు, ప్లైవుడ్ అట్టలు, గుడ్డ మొదలైన వస్తువుల ధర విపరీతంగా పెరిగిపోవడంవల్ల బ్యానర్లు తయారు చేయడం అధిక వ్యయంతో కూడుకొన్నదైనది ప్లైవుడ్‌కు బదులుగా బ్యాక్ డ్రాప్‌గా వెదురు తడికలు, దుంగతో తయారుచేయబడిన చాపలు, తడికలు ఉపయోగిస్తే చాలా తక్కువ వ్యయంతో బ్యానర్లు కటవుట్లు తయారుచేయవచ్చును అవసరం అనుకుంటే యీ చాపలకు తడికలకు రంగు వేయవచ్చు. శాంతినికేతన్ స్కూలు పద్ధతి ప్రకారం యీ ఓరియంటల్ ఆర్టు భారతీయ కళలు, భారతీయ సంస్కృతిని వెలుగులోకి తీసుకొనిరావడానికి దోహదపడుతుంది ఇటీవల విడుదలయిన పాటల అమ్మమనసు చిత్రాలకు పై చెప్పిన క్రొత్త ప్రయోగం చేయగా అవి పత్రికలలో ప్రత్యేకమైనవిగా అందరి మెప్పును పొందాయి ఈ పద్ధతిలో తక్కువ వ్యయంతో ఎక్కువ ఆకర్షణీయంగా చిత్రాలు విడుదలైనపుడు శత దినోత్సవ సమయాల్లోను సభలు సమావేశాల స్వాగత ద్వారాల నిర్మాణంలోను నూతన పద్ధతిలో బ్యానర్లు తయారుచేయవచ్చు స్థానికంగా తయారయ్యే వస్తువుల కొనుగోలుకూడా ప్రోత్సహించినట్లు కాగలదు



"భారత" లో చంద్రమోహన్, రమాప్రభ

పాకాల చెరువుకు నీటి వనర్లు
నర్సంపేట తాలూకా రైతు మహాసభ తీర్మానం

నర్సంపేట, నవంబరు 29

పాకాల చెరువుకు నీటి వసతులు కల్పించి, ఆయకట్టు భూమి మొత్తంగా సాగులోకి తీసుకు రావలసిందిగా కోరుతూ వరంగల్‌జిల్లా నర్సంపేట తాలూకా తృతీయ మహాసభ తీర్మానించింది

మహాసభ కొత్తూరు గ్రామంలో నవంబరు 21 వ తేదీన సంఘ అధ్యక్షులు శ్రీ కంది వీరారెడ్డి అధ్యక్షతన జరిగింది రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు వరంగల్‌జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ తమ్మెర వెంకట రామ నర్సయ్య, ములుగు తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ ఎలదూరి సుబ్బారావు హాజరయ్యారు

మహాసభకు 20 గ్రామాలనుండి 154 మంది ప్రతినిధులు హాజరయ్యారు

మహాసభ ప్రారంభంలో శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు రైతుసంఘ పతాకం ఎగుర వేశారు

రాష్ట్ర, జిల్లా నాయకుల సందేశాల అనంతరం, తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ కె నర్సింహారెడ్డి తరపున 1970 మహాసభ అనంతరం సంఘ కార్యకలాపాలపై శ్రీ కంది మల్లారెడ్డి సంఘ నిర్మాణంపై రిపోర్టు ప్రవేశపెట్టారు చర్చలో 16 మంది ప్రతినిధులు పాల్గొని, నివేదిక అమోదించారు వివిధ రైతు సమస్యలపై తీర్మానాలు ఆమోదించారు

తర్వాత 27 మందితో తాలూకా కిసాన్ కౌన్సిల్, 9 మందితో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

శ్రీ కంది వీరారెడ్డి అధ్యక్షులుగా, శ్రీ కొరె కొమరయ్య కార్యదర్శిగా ఎన్నుకున్నారు

సాయంత్రం 500 మంది వాలంటీర్లతో డప్పులు, బ్యాండుమేళంతో ఊరేగింపు జరిగింది. తర్వాత శ్రీ కంది వీరారెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది

శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీతమ్మెర వెంకట రామనర్సయ్య, శ్రీ కంది మల్లారెడ్డి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు సభకు సుమారు 3000 మంది ప్రజలు హాజరై, వర్షం కురుస్తున్నా చివర వరకు వున్నారు

అనంతరం వరంగల్ జిల్లా ప్రజా నాట్యమండలివారిచే శిథిలాలయం నాటిక రసవత్తరంగా ప్రదర్శింపబడింది

ఆహ్వాన సంఘ అధ్యక్షులు శ్రీ గర్నెపల్లి నారాయణ వందన సమర్పణ చేశారు

బి. నర్సింహం మృతి

రామన్నపేట నవంబరు 29

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా కూరెళ్ళ గ్రామ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త బండెల నర్సింహం యీనెల 22వ తేదీన మృతి చెందారు నర్సింహం ఆంధ్ర మహాసభ కాలం నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా వుంటూ వచ్చారు కమ్యూనిస్టుపార్టీ నడిపిన చారిత్రాత్మకమైన తెలంగాణాసాయుధపోరాటంలో మోత్కూరు ఏరియాలో ప్రముఖ పాత్ర వహించారు. సాయుధ పోరాట కాలంలో కుటుంబాన్ని వదిలి, రహస్యంగా గ్రామాలలో పార్టీ ప్రచారం చేశారు నర్సింహాన్ని హైదరాబాద్‌లో అరెస్టుచేసి చిత్రహింసలకు గురి చేశారు నైజాం నిరంకుశ ప్రభుత్వం 8 సంవత్సరాల పాటు ముషీరాబాదు ఖమ్మం, జాల్నా జైళ్ళలో నిర్బంధించింది

నర్సింహం మృతి చెందగానే వందలాది వ్యవసాయ కార్మికులు, రైతులు, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, యువజన, విద్యార్థి సంఘాల కార్యకర్తలు వెళ్ళి అంతిమ దర్శనం చేసుకున్నారు సంతాప సూచకంగా నల్ల బాడ్జీలు ధరించారు నర్సింహం అంత్యక్రియలకు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ బి రాంరెడ్డి, తాలూకా యువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ కె నర్సయ్య హాజరై మృతదేహంపై తాలూకా పార్టీ తరపున బి రాంరెడ్డి తాలూకా యువజన సమాఖ్య తరపున కె నర్సయ్య, వై మల్లయ్య కె. బాలరాజుగారలు పూలహారాలు వేశారు

నర్సింహం వయస్సు 60 సంవత్సరాలు వారికి యిద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు కూరెళ్ళ గ్రామ కమ్యూనిస్టు పార్టీకి పునాదులు వేసినవారిలో నరసింహం ప్రథముడు వందలాది ప్రజలు నరసింహానికి తుది వీడ్కోలు యిస్తూ దహనసంస్కారాలు జరిపారు

సంతాపసభలో శ్రీయుతులు మల్లయ్య, కె నర్సయ్య ప్రభృతులు ప్రసంగించారు

కొర్పోల్‌లో బహిరంగసభ

ఎల్లారెడ్డి, నవంబరు 24

నిజామాబాదు జిల్లా ఎల్లారెడ్డి తాలూకా కొర్పోల్ గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన యీ నెల 18 వ తేదీన 500 మందితో బహిరంగ సభ జరిగింది

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఉమాశంకర్ జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను, ప్రపంచంలో పలు దేశాల్లో సామ్రాజ్యవాదులు జరుపుతున్న కుట్రలను వివరించారు

శ్రీ టి రామకృష్ణ (జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి) రైతుల పరిస్థితులను వివరించి, రక్షిత కౌల్దారులకు పట్టాలు యివ్వాలనీ, ఎరువులు సక్రమంగా పంపిణీ చెయ్యాలనీ విజ్ఞప్తి చేశారు

ముడెగ్రాంలో

కామారెడ్డి తాలూకా ముడె గ్రామంలో యీనెల 19వ తేదీన రైతుసంఘ అధ్యక్షులు శ్రీ అంజయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగింది సభకు 400 మంది ప్రజలు హాజరయ్యారు

శ్రీ ఉమాశంకర్, శ్రీ టి రామకృష్ణ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరించారు రైతు సమస్యలను వివరించారు

శ్రీ అంజయ్య రైతుసంఘ నిర్మాణ అవశ్యకతను వివరించారు

శ్రీనివాస బుర్రకథ దళం అమరజీవి బుర్రకథ చెప్పింది

సామర్లకోటడి.ఎస్.ఎ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా నిలిపివేత

సామర్లకోట నవంబరు 27

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రకారం 1974 75 సీజనులో చెరకు టన్ను 1 కి రు 120 లు ప్రాథమికంగానూ, లెవీ ధరకు మించి స్వేచ్ఛామార్కెటు అమ్మకాలవలన వచ్చిన అదనపురాబడిలో 66 శాతం యిచ్చుటకు అగ్రిమెంటు టన్నేజిలో 85 శాతానికి చెరుకు దిగుబడి తక్కువ వచ్చిన రైతులకు కూడా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అమలు పరచడానికి డి యస్ అండ్ ఎ కంపెనీ సామర్లకోటవారు నిరాకరించారు అందువలన రైతులు ఫ్యాక్టరీకి చెరుకు సరఫరా నిలిపివేశారు.

రేడియో

సోమవారం డిసెంబరు 2

శక 1896 అగ్రహాయన 11

హైద్రాబాద్ - (ఎ)

400 4 మీ (7140 కిలో సై)

6.10 భక్తిరంజని- తత్వం, అన్నమాచార్య, పురందరదాస కృతులు; 6.55 ఆంధ్ర సమ్మేళనం; 7.15 కిరాణాద్యుసీయం ; 7 30 సంగీత సుధ; 7 45 చిత్రసీమ- జీవన తరంగాలు భక్త జయదేవ, రాముడే దేవుడు కృష్ణ ప్రేమ; 8 20 వీణ; 11 45 ఉన్నత పాఠశాలలకు; 12.00 సంగీత సుధ; 1.10 చిత్రసీమ : బాగుదు ఘూతలు, పెళ్ళికానుక తందన, రాధమ్మ పెళ్ళి; 1 20 మీనాక్షి రామనాథన్; 2 10 హైస్కూళ్ళకు ఇంగ్లీషు పాఠం 10వ తరగతి 6.30 విజయవాడ వలే; 7 15 ఇల్లూ వాకిలి 7.40 మీరు కోరిన పాటలు; 8 15 వీణ 9 30 లలితసంగీతం- బి లక్ష్మీనారాయణ; 10 10 మీనాక్షి రామనాథన్; 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

6.05 భక్తిరంజని: దేశభక్తి గేయం వస్తుతి నాతయాకలాం; 7 10 సంస్కృత పరిచయం; 7.30 భక్తి పిర్కో సంగీతం - సంపూర్ణ రామాయణం కాంతి నివాసం; 7 40 సంగీత శిక్షణ - దేశభక్తి గేయం; 11 40 ఉన్నత పాఠశాలలకు; 1 20 చిత్ర తరంగిణి డాక్టర్ ఆనంద్ గోపాలుడు - భూపాలుడు; 1 30 మదురై మణి అయ్యర్; 5.30 ఏ విజయలక్ష్మి; 6.00 చిత్రతరంగిణి మాతగమ్మ కథలం 6.40 బుర్రులు; 7 40 యువవాణి - లలిత సంగీతం; 9.15 మా గురువులు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు - వేదుల సత్యనారాయణశాస్త్రి - ప్రసంగము; 10 00 ఏ. విజయలక్ష్మి; 10.30 సమాప్తి

ఆల్ ఇండియా పాప్యులారిటీ కంటెస్టు

మొత్తం 21 గల నమూనా ఎంట్రీ ఫీ లేదు - మీరు బహుమతి తప్పక గెలవండి

4	9	8
11	7	3
6	5	10

మొదటి బహుమతి: నైనిటాల్‌కు ఉచిత ట్రిప్పు లేదా రు 900/- నగదు 2 వ బహుమతి: 500 నగదు 3 వ బహుమతి: (300) రు 270/ లు చేసే టొమో జపాన్ మోడల్ 3 బ్యాండ్ అల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్లు నగరందరకే ప్రతి కుటుంబానికి జీవితాంత కానుక 4వ బహుమతి: మా ఆఫీసుకు చేరిన మొదటి ఎంట్రీకి రు 200/-లు నగదు ప్రమోటర్ల నిర్ణయమే చివరిది 4 (నాలుగు) నుండి 12 (పన్నెండు) వరకుగల అంకెలను ఉపయోగించి నిలువుగా, అడ్డంగా మూలగా ఎటుకూడినా మొత్తం 24 (ఇరువది నాలుగు) వచ్చునట్లు పూర్తి చేయాలి ఒక అంకె ఒకసారి మాత్రమే వాడాలి ఎంట్రీలకు సాదాకాగితం వాడాలి గెలుపొందినవారు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సుఫీజు వారే చెల్లించాలి ఫలితాలకు ఖాళీ మనియార్డరు ఫారముతో 45 పైసల స్టాంపులు పంపండి

పంపు ముగింపు తేదీ: 24-12-74

GENERAL MANAGER (VA 24)
Post Box No 1293 Delhi-6

కెంపుల కుప్పలు

FREE దైవసహవాసం ఉచితం

మానవుని శక్తితో సాధించలేని అనేక సంగతులను దైవశక్తితో సాధించగలమని అనేకులు విశ్వసించిరి ఆ దైవశక్తికోసం ప్రార్థించుటకు దైవసన్నిధికివారు సమస్తము సాధ్యపరచె దేవుడున్నాడనే నమ్మకమున్న ఎందువలన దేవునిని అడుగరు? కారణం అనేకం

తెల్లవారినదగ్గరనుండి సంధ్యచీకటికమ్మేవరకు మానవులకున్న లెక్కకుమించిన కార్యక్రమములలో వారికి దైవ సన్నిధిని చేరే సమయముండదు ప్రశాంతంగ దేవునిపై ఏకాగ్రతతో కూర్చుని ప్రార్థించుటకు లక్షలొంటై ఆటంకాలు, రాత్రి విశ్రమించేవేళకు అయాసం, అలసట వినుగు నిద్ర మిమ్ములను ఆవరిస్తుంటే ప్రార్థించటం అసాధ్యం.

ఇంకా కొంత మందికి గడచిన పాపజీవితం జ్ఞాపకాలు కలవరపెట్టుటవలన వారు ప్రార్థించలేరు పవిత్రమైన దైవ సన్నిధిలో చేరి ప్రార్థించుటకు వారు తగరని ప్రార్థన నుండి విరమిస్తారు ఇంక కొంతమంది "ఎంతగ ప్రార్థించిన ప్రార్థనలకు జవాబు రానందుకు విసిగి వేసారి దేవుడుకూడా వారిని మరచిపొయ్యాడని తలంచి ప్రార్థనలను మానివేస్తారు ఇంక ఈ ఇహలోకపు జ్ఞానము మానవుల్లో అభివృద్ధి చెందినకొలది, ప్రార్థన లాలకించి వాటికి జవాబులు అనుగ్రహించే దేవుడున్నాడనే విశ్వాసం సన్నగిలి సర్వసృష్టికర్తయైన దేవాదిదేవుడు ఒక సాధారణ మానవుని కష్టసుఖాలలో ఆసక్తి కలిగి యున్నాడనే సత్యమే విస్మరించి ప్రార్థన చెయ్యరు ఇంక కొంతమంది అదృష్టవంతులకు ఆస్తిపాస్తులు ఎదవులు స్నేహితులు ఆరోగ్యం ఆనందం సమస్తము సమృద్ధిగా ఉన్నవి కాబట్టి ఇంక దేవుని యొద్దనుండి, కోరుకోవలసిన ప్రత్యేక కోరిక లేవియులేవు కాబట్టి దేవునిని ప్రార్థించరు వీరందరికి మహోన్నతుడైన పాల్ ఒకే విధమైన సలహాను అందిస్తున్నాడు మీ రంతా ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి' అని

మీకు లెక్కకు మించిన కార్యక్రమములున్నాసరే మీరు ఘోరమైన పాపపు జీవితాలు జీవించినాసరే మీరు నిరాశతో, అలసటిస్తున్నాసరె మీకు లక్షలొంటై సందేహాలున్నాసరె, మీ కోరికలన్నీ సిద్ధించి, ఇంక దేవునిని అడుగుటకు ప్రత్యేకమైన ఏ అవసరమూ లేకున్నసరె, పట్టుదలతో ప్రార్థన చేయండని పరిశుద్ధ గ్రంథం హెచ్చరిస్తుంది

ప్రార్థన అనగా దేవుని యొద్దనుండి అడుక్కోటం మాత్రమేకాదు, అది పరిశుద్ధుడైన దేవునితో సహవాసం అది నిన్ను సృష్టించిన సృష్టికర్తతో సంభాషించుట ఇది అందరికి ఎంతో అవసరం

సజ్జనుల సహవాసముతో ఒక దుర్మార్గుడు సన్మార్గములోకి మార్చబడినట్లు సర్వశక్తిగల దేవునితో సహవాసమువలన మానవుడు కూడ క్రమక్రమంగా మార్పు చెందక మానడు ఆ దేవుని సహజ గుణములైన, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, కనికరము ఆశానిగ్రహము, ఆయనతో సహవసించిన మానవునిలో కూడ కనిపించగలవు

మీరు ప్రార్థనలో పట్టుదల కలిగి యున్నారా?

చదలవాడ చంద్రమతీదేవి

ఉచితం

మీ ఇంట్లో కూర్చొని బైబిల్ పరిశోధన మీద ఒక్కటి సర్టిఫికెట్ పొందాలన్నా, బైబిల్‌కు సంబంధించిన అందమైన పుస్తకాలు కావాలన్నా ఒక కార్డుపై మీ పూర్తి అడ్రస్ స్పష్టముగా వ్రాయండి పోస్టు ఖర్చులు కూడా మావే.

ఉచితం

ఇదీ అడ్రస్:
ఎస్. జాన్ డేవిడ్,
ఫార్ కార్నర్స్,
పోస్టు బాక్సు నెం 315
విజయవాడ - 2.

Gospel Message inserted by Mr S John David,
FAR CORNERS, P. B. No. 315, Vijayawada-2

అఖిల భారత
చేతి పనుల
సప్తాహం

2-9 డిసెంబర్ 1974

సప్తాహ సమయంలో అన్ని ప్రభుత్వ
ఎంపోరియాలలోని కొనుగోళ్ళమీద
ప్రత్యేక రియాయితీ



అఖిల భారత చేతిపనుల బోర్డు
davp 74/268

విశాలాంధ్ర

1974 డిశంబరు 1 ఆదివారం

జె. పి. కొత్త జిత్తు

రాజకీయ జిత్తులు, ఎత్తులు వేయటంలో జయప్రకాశ్ అందెవేసిన చేయి అని అంగీకరించక తప్పదు ఇంతవరకు వ్యతిరేకంగా ఉన్న కార్మిక వర్గాన్ని మభ్యపరచి తన విప్లవ విద్రోహ ఉద్యమంలోకి యీడ్చుకు రావటానికై సరికొత్త చిట్కా-ప్రయోగించాడు. అది వ్యాపార పారిశ్రామిక రంగంలో వున్న అవినీతిపై పోరాటం.

ఆదిలో ఆయన ప్రారంభించిన ఉద్యమం అవినీతికి, అధిక ధరలకు వ్యతిరేకంగా ఆ తరువాత గఫూర్ మంత్రివర్గానికి, బీహార్ శాసనసభకు వ్యతిరేకంగా ఆ పిమ్మట అవినీతికి 'గంగోత్రి'అయిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, తరువాత శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తినియంతృత్వానికి వ్యతిరేకంగా ఆపిమ్మట సాధ్యమయితే ఇతర రాష్ట్రాలలో శాసనసభలకు వ్యతిరేకంగా యింకా,యింకా . ఇక యిచ్చిన నినాదాలు చూస్తే, నీతిదాయకమైన పరిపాలన, ప్రజా శాసనసభ, ప్రజాధికారం, పార్టీరహిత ప్రజాస్వామ్యం, సంపూర్ణ విప్లవం, వగైరా నినాదాలు యిస్తూనే మరోవైపు రాబోయే ఎన్నికలలో రెండే రెండు శక్తుల మధ్య పోరాటం అంటూ తన విద్రోహ ఉద్యమాన్ని విస్తృతంచేసే లక్ష్యంతో మితవాద, మతవాద శక్తులను, ప్రాంతీయ దురభిమాన శక్తులను,అతివాద అవకాశవాదులను సమీకరించటానికి రకరకాల వాగాడంబర నినాదాలను, ఎత్తుగడలను రూపొందించాడు.

బీహారులో తన ఉద్యమం ప్రజాశక్తుల విజృంభణ ఘాటికి కకావికలై పోతూండటంతో, దానిని ఎలాగైనా నిలబెట్టుకొనే వ్యూహంతోయిప్పుడు బడా వ్యాపార, బడా పరిశ్రమల రంగం నుండి అవినీతిని తొలగించాలనే నినాదం యిస్తున్నాడు బీహారు విద్రోహ ఉద్యమానికి వ్యతిరేకంగా కార్మికవర్గం వీరోచితంగా నిలబడింది కనుకనే కార్మికవర్గాన్ని జయప్రకాశ్ తెగనాడాడు ఇప్పుడు కార్మికవర్గం అండ పొందేందుకు యీ సరికొత్త చిట్కా ప్రయోగించాడు అందుచేతనే, బడావ్యాపారసంస్థల్లో ఉన్న అవినీతికి వ్యతిరేకంగా పోరాడటంలో కార్మికవర్గపాత్ర ఉందని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాడు.

రాజకీయాలలో అవినీతి, వాణిజ్య, వ్యాపార రంగంలో అవినీతి విడదీయరానివనే జ్ఞానోదయం కలగటానికి సర్వోదయ సాధుపుంగవునికి 8 మాసాలు పట్టిందా! సంపూర్ణ విప్లవ రథ సారథి, లోకనాయకుడు అంత అమాయకుడా!

వ్యాపార, పారిశ్రామిక రంగం నుండి అవినీతిని గెంటివేసేందుకు జయప్రకాశ్ చెప్పిన చిట్కా ఏమిటి? రాజకీయ పార్టీలకు యిచ్చే విరాళాలు రహస్యంగా కాక బహిరంగంగా అంటే ఖాతా పుస్తకాలలో సమోదుచేసియివ్వాలట, దానితో అవినీతి పోతుందా?

గుత్త వ్యాపారులు, బడా పరిశ్రమాధిపతులు పెంచి పోషిస్తున్న మహమ్మారి రూపం దాల్చిన అవినీతిలో రాజకీయ పార్టీలకిచ్చే విరాళాలు ఒక భాగం మాత్రమే సమాజంలో అన్ని స్థాయిలలో, అన్ని రంగాలలో ఉన్న అవినీతి ఒక్కమాటలో సమాజం మొత్తాన్ని కలుషితం చేస్తున్న దుర్గంధ భూయిష్టమైన అవినీతిని తొలగించడం ఎలా? లైసెన్సులు, పర్మిట్ లు, కోటాలకై గుత్త పరిశ్రమాధిపతులు యిస్తున్న కోట్లాది రూపాయల లంచాలు, ఆ విధంగా ప్రభుత్వ యంత్రాంగంలో పెరిగిపోతున్న అవినీతి, గుత్త వ్యాపారుల దొంగ ఎకౌంట్లు, దొంగ డబ్బు వారు సాగించే ఘాతుక కల్తీ వ్యాపారం, దొంగ నిల్వపోతలు కార్మికుల రక్తమాంసాలపై వారు ఆర్జిస్తున్న ధనరాసులు వగైరా అవినీతిని తొలగించటానికి జయప్రకాశ్‌కు ఏదైనా ఒక మార్గం ఒక పంథా ఉన్నదా?

బిజూపట్నాయక్, మహామాయ ప్రసాద్‌సిన్హాలాంటి రోసిపోయిన మాజీ ముఖ్యమంత్రులు, రాంఘర్ రాజాలాంటి కరుడు గట్టిన జమిందారులు, గనుల యజమానులు, గోయెంకాలాంటి అవినీతి మూర్తీభవించిన గుత్తాధిపతుల అండదండలతో జయప్రకాశ్ రాజకీయ రంగంనుండి, వ్యాపార, వాణిజ్య రంగంనుండి అవినీతి నిర్మూలిస్తాడా?

అవినీతికి మూలకందంగా ఉండి నేటి ఆర్థిక వ్యవస్థపై గల 75గుత్తకుటుంబాల బలమైనపట్టును బద్దలుగొట్టడంద్వారానే అవినీతి నిర్మూలన కార్యక్రమం జయప్రదం కాగలదు దానికి జయప్రకాశ్ సిద్ధమేనా? 75 గుత్త కుటుంబాల ఆస్తుల జాతీయకరణకు సమగ్ర భూసంస్కరణలకు జయప్రకాశ్ సిద్ధమేనా? అన్న కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు సూటి ప్రశ్నకు 'లోకనాయకుడు' కప్పదాటువేసాడు.

కుప్పిగంతులతో, వాగాడంబర నినాదాలతో జయప్రకాశ్ నిర్మించుతున్న విప్లవ విద్రోహ ఉద్యమాన్ని కార్మికవర్గం, విద్యార్థిలోకం ఇతర కష్టజీవులు ప్రజాతంత్రవాదులు తిప్పికొట్టగలరనే విశ్వాసాన్ని బీహారు అనుభవం మరింతగా బలపరుస్తున్నది.

బంగ్లా- జి.డి.ఆర్. సంయుక్త ప్రకటన

ఢాకా, నవంబరు 30

తూర్పు జర్మనీ (జి డి ఆర్) ప్రధాని సిండర్మన్ బంగ్లాదేశ్‌లో నాలుగురోజుల అధికార పర్యటన ముగింపు సందర్భంగా నిన్న యిక్కడ సంయుక్తంగాప్రకటన విడుదల చేశారు

పరస్పరగౌరవం సమానత, న్యాయం ప్రస్తుతం అమలుజరుపుతున్న ఒప్పందాల మేరకు ఉపఖండ సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అవుతాయన్న ఆశాభావం అందులో వ్యక్తంచేశారు.

సైప్రస్ విభజనకు మకారియోస్ వ్యతిరేకత

ఏథెన్సు, నవంబరు 30

టర్కిష్ సైప్రియాట్లతోసంప్రదింపులు జరపడానికి వారికి స్వయంపరిపాలనాధికారం యివ్వడానికి నేను సుముఖంగా వున్నాను కాని సైప్రస్ విభజనకుమాత్రం ఏమాత్రం అంగీకరించనని ఆరునెలల్లక్రితం సైప్రస్ నుండి నిష్క్రమించిన అధ్యక్షుడు మకారియోస్ నిన్న ఏథెన్సులో ప్రకటించారు

మకారియోస్ నిన్న ఏథెన్స్ వచ్చారు ఒక దేశాధిపతికి యిచ్చే రూపంలో సర్వ లాంఛనాలతో ఆయనకు స్వాగతం యివ్వబడింది

ఆయనకు అభివందనలు తెలియజేయడానికి వచ్చిన 60 వేలమంది గ్రీక్ ప్రజలను ఉద్దేశించి ఆయన బస చేసిన హోటల్ బాల్కనీ నుండి ప్రసంగిస్తూ పై విషయాలను తెలియజేశారు ఏథెన్స్‌లో వున్నప్పుడు ఆయన గ్రీక్ నాయకులతో సంప్రదింపులు జరుపుతారు వచ్చే శుక్రవారం సైప్రస్ వెళతారు

విశాఖ ప్రాంతంలో బస్సురూట్ల జాతీయంపై రు3.5కోట్లవ్యయం

అజిత్‌సింగ్ వెల్లడి

విశాఖపట్నం, నవంబరు 30

రాష్ట్ర రవాణా సంస తూర్పుగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో కొన్ని బస్సు రూట్లు జాతీయంమీద రు 3 5 కోట్లు వ్యయం చేస్తుందని ఆర్ టి సి చైర్మన్ శ్రీ అజిత్‌సింగ్ నిన్న ఇక్కడ తెలిపారు

ఈ జిల్లాల్లో రాష్ట్ర రవాణా సంస్థ 110 బస్సులను ప్రవేశపెట్ట నిర్ణయించిందని, విశాఖపట్టణంలో బస్ స్టాండ్, బస్ డిపో, విజయనగరంలో ఒక పెద్ద వర్కుషాపు, కాకినాడలో ఒక బస్ స్టాండ్ నిర్మించబడతాయని తెలిపారు.

విశాఖపట్నం నుండి దాదాపు 30 బస్సులు పిఠాపురంనుండి నడప బడతాయని ఆయన తెలిపారు

ప్రపంచబ్యాంకుబృందంరాక

దేశంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికిగల అవకాశాలనుగురించి అధ్యయనం చేస్తున్న ప్రపంచ బ్యాంకు బృందం విశాఖపట్నం వచ్చింది

చేపల రేవులఅభివృద్ధికి ప్రపంచ బ్యాంకు రు 75 కోట్లు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగా వున్నదని బృందం వెంటమున్న కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ డిప్యూటి కార్యదర్శి శ్రీ కె వి. దీక్షిత్ పత్రికలవారికి తెలిపారు,

చేపలుపట్టే యంత్రాలతో నడిచే పడవలు, ట్రాలర్లు ఇతర పరికరాలు సరఫరా చేయాలని ప్రపంచ బ్యాంకు నిర్ణయించింది

రు 3 5 కోట్ల వ్యయంతో విశాఖపట్నం రేవుకు ప్రక్కనే నిర్మింపదలచిన చేపల రేవును గురించి ప్రస్తావించి, ఈ రేవు విషయంలోకూడా ప్రపంచ బ్యాంకు ఆసక్తి కలిగివున్నదని, అవసరమైన ఆర్థిక సహాయం అందచేయవచ్చునని అధికారులు తెల్పారు

రు 1,18,60 000 వ్యయంతో గుంటూరు జిల్లా నిజాంపట్నంలోను, రు 4 12 70 000 వ్యయంతో కాకినాడలో నిర్మించదలచిన చేపలుపట్టే ప్రాజెక్టులకు కూడా ప్రపంచ బ్యాంకు సహాయం అందచేయ వచ్చునని తెలిపారు

ఢిల్లీలో బ్రెజ్నెవ్ పర్యటన వార్షికోత్సవం

న్యూఢిల్లీ, నవంబర్ 29

హిందూ మహా సముద్రంలో విదేశీ సైనిక స్థావరాలను నిరోధించేకృషిలో భారత సోవియట మైత్రి ప్రధాన పాత్ర వహించిందని కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్ డి శర్మ అన్నారు

సోవియట్ తోడ్పాటు గనక లేకపోతే 1971 బంగ్లాదేశ్ సంక్షోభం పరిణామాలు మరోవిధంగా ఉండేవన్నారు బ్రెజ్నెవ్ భారత పర్యటన వార్షికోత్సవ సందర్భంగా ఇస్కస్ ఆధ్వర్యాన నిన్న జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ ఎస్ ఏ డాంగే, ప్రణాళికాశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఐ. పి శుక్లా సోవియట్ ఛార్జ్ డీఎఫైర్స్ ఎస్ ఎస్ ఓర్లోవ్‌లు సభలో ప్రసంగించారు

ప్రధాని శ్రీమతి గాంధీ, విదేశాంగమంత్రి చావన్ రక్షణ మంత్రి స్వరణ్‌సింగ్‌లు పంపిన సందేశాలను సభలో చదివారు

బ్రెజ్నెవ్ పర్యటన సందర్భంగా జరిగిన ఆర్థిక సహకార ఒప్పందం రెండు దేశాల చరిత్రలో మైలురాయి అని శ్రీమతి గాంధీ అన్నారు ఒప్పందం తదనంతర చర్యలు అనుకున్నట్లుగా సాగుతున్నందుకు శ్రీ చావన్ హర్షం ప్రకటించారు

ఆసియాలో అనిశ్చిత పరిస్థితి

సమిష్టి భద్రతకు సమయం ఆసన్నంకాలేదని ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 30

ఆసియా సమిష్టి భద్రతకు సమయం ఇంకా పరిపక్వం కాలేదనీ అయితే పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందనీ ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు

తూర్పు జర్మనీ జర్నలిస్టుల బృందానికి ఆమె గత వారం ఇచ్చిన యింటర్వ్యూ పూర్తి పాఠం నేడు విడుదల చేయబడింది వారు శ్రీమతి గాంధీని యిలా అడిగారు: సమిష్టి కృషిద్వారా సౌమనస్యం భద్రత సాధించాలన్న భావం యూరప్‌లో జయప్రదమైంది సమిష్టికృషిద్వారాసౌమనస్యంసాధించాలన్న భావన అమలుకు ఆసియాలో అవకాశాలు ఎంతవరకూ ఉన్నాయనుకుంటున్నారు?

ఇందిరాగాంధీ ఇలా సమాధానంచెప్పారు: దురదృష్టకర మేమిటంటే ఏ సమస్య పైనా యింకా ఆసియా ఒకటి కాలేదు ఈ దేశాలు విభిన్న సమస్యలు ఎదుర్కొంటున్నాయని మీకు తెలుసు చివరికి ఆలీన దేశాల్లో కానీ, అలాంటి మరే వేదికపైగానీ ఆసియా దృక్పథం అనే దాన్ని మేమెప్పుడూ ముందుంచలేదు కానీ ఇప్పుడు మా దేశాల్లో చాలా వాటి మధ్య మంచి ద్విపక్ష సంబంధాలున్నాయి ప్రజలంతా మరింతగా కలిసి కృషిచేసే మంచి పరిస్థితి వస్తుందని మేం ఆశిస్తున్నాం

అందర్నీ ఒప్పించాలి

చూడండి: మీ మీ సమస్యలన్నీ ఒక దాని కొకటి ముడిపడినవేగాని పరస్పర విరుద్ధమైనవి కావని అన్నిదేశాలనూ ఒప్పించ గలిగినపుడే సమిష్టి భద్రత పనిచేస్తుంది ఆసియాలో ఆ పరిస్థితి ఇప్పుడే ఇంకా రాలేదు కానీ, పరిస్థితి గతంలో కంటే మెరుగుపడిందనుకుంటా' అన్నారు

శతాబ్దాల తరబడి ఆసియా ఖండం ఎన్నో కష్టనష్టాల కోర్చిందని చెపుతూ ముఖ్యంగా యుద్ధానంతర కాలంలో అన్ని దేశాలూ ఒక వైపు పురోగమిస్తూండగా, ఆసియామాత్రం సంఘర్షణల నెలవుగామారింది ఇప్పటికి నానారకాల సంఘర్షణలంతం కాలేదు ఒకచోటనో మరొక చోటనో తీవ్ర పోరాటంగానీ, ఇతర తరహాల సంఘర్షణ ఉద్రిక్తతలుగానీ ఉన్నాయి

కనుక ఈ రాజకీయ సమస్యలు కొన్ని పరిష్కరిస్తేగాని ఏ రకమైన సహకారమైనా చాలా కష్టతరమవుతుందన్నారు.

సౌమనస్యంపట్ల హర్షం

సౌమనస్యంవేపుగా పురోగమించే ధోరణి పట్ల హర్షం ప్రకటించారు అయితే యీధోరణి ఎవరికైనా వ్యతిరేకంగాగానీ, కొత్త రకాల ముఠాలకూ, కొత్త ప్రమాదాలకూ వినియోగించకుండునట్లు హెచ్చరించారు

"ప్రస్తుతం ప్రపంచ పరిస్థితి త్వరితంగా మారుతోంది కొత్త కూటములు ఆవిర్భవిస్తున్నాయి, సహకారానికి మేం సర్వదా సాయం చేస్తాం అన్నారు.

భారత - పాక్ సంబంధాల గురించి ప్రస్తావిస్తూ సిమ్లా ఒప్పందం అమలు ఎగుడు దిగుడుగా ఉందని చెప్పారు కొన్నిసార్లు కొంచెం ముందుకు వెళ్తాం అప్పుడు తిరాదూస్తే వెనక్కి పోతున్నట్టుంటుంది. ఎందుకంటే ఈ సరిహద్దువెంట అన్నిరకాల ప్రకటనలు వస్తుంటాయ్ వాటిలో కవ్వింపు లుంటాయ్ అయినా ఆరకం వాటికి మేం సమాధానాలివ్వమనుకోండి" అన్నారు.

కమ్యూనికేషన్లు, వాణిజ్య సంబంధాల పునరుద్ధరణకు రెండుదేశాల మధ్య చర్చల గురించి వివరించారు అయితే, ఐ రా స తదితర చోట్ల పాకిస్తాన్, భారత్ వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్న సమయంలోనే ఈ చర్చలు - ఒప్పందాలు జరుగుతున్నా యన్నారు

అణ్వాయుధరహితమండలం

ఆసియాలో అణ్వాయుధ రహితమండలానికై చేసిన ప్రతిపాదనను భారత్ వ్యతిరేకిస్తున్నదనేనవాదాన్నిపాకిస్తాన్‌చేస్తోంది

అణ్వాయుధ రహిత మండలం ఉండాలని మేమంటున్నాం అయితే అన్నిదేశాలూ అందులో ఉండాలని భావిస్తున్నాం కేవలం ఒకేఒక్క భారత్‌కు వ్యతిరేకంగా ఆ ప్రతిపాదన ఉద్దేశించకూడదు

అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగిస్తామని ప్రపంచంలో ప్రకటించిన ఏకైక దేశం మాదే మా అణుశక్తి రియాక్టర్లు, పరిశోధక కేంద్రాలు ఏర్పరిచే ప్రారంభదశ నుండి మాకీ అభిప్రాయాలు బలంగా వున్నాయి" అన్నారు.

ఢిల్లీలో సోవియట్ యువజన ప్రదర్శన

న్యూఢిల్లీ, నవంబరు 29

సోవియట్ కమ్యూనిస్టు నాయకుడు బ్రెజ్నెవ్ భారత పర్యటన వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 2 నుండి యిక్కడ సోవియట్ యువజన ప్రదర్శన జరుగుతుంది

నిత్యజీవితంలో సోవియట్ యువతరం కార్యకలాపాలను చూపే ఫోటో ప్రదర్శనను నిర్వహిస్తామని సోవియట్ యువజన సంఘాల నాయకుడు ఎడ్వర్డ్ సోలార్యోవ్ నిన్న పత్రికల వారికి చెప్పారు ఆర్థిక రాజకీయ, శాస్త్ర సాంస్కృతిక రంగాలలో సోవియట్ యువతరం పాత్రను ప్రతిబింబించే ఫిలింలు స్లైడులు ప్రదర్శించబడతాయి. వివిధ రంగాలలో భారత-సోవియట్ సహకారాన్ని చూపే ఫోటోలు కూడా ఈ ప్రదర్శనలో ఒక భాగం

సోవియట్ యువకులు రూపొందించిన యంత్రాలు, రేడియో సెట్లు యితర అధునాతన పరికరాలు ప్రదర్శనలో ఉంటాయి యంత్ర మానవుడు ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణ కాబోతాడు, మద్రాసు కలకత్తాలలోకూడా ఈ ప్రదర్శన జరుగుతుంది

లోక్‌సభ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవంబరు 29

ఇనుము పరిశ్రమనుకానీ ఇనుప గనులను కాని జాతీయం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని ఉక్కు గనులశాఖ స్టేట్‌మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నిన్న లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రామావతార శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలిపారు

ప్రధాని ఎన్నికల పర్యటన ఖర్చు

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీచే ఎన్నికల పర్యటన సందర్భంగా విమానాలు వాడుకున్నందుకు గాను భారత వైమానిక దళానికి బకాయిపడ్డ లక్ష 69వేల రూపాయలు చెల్లించడం జరిగిందని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ లోక్‌సభలో తెలిపారు

భారత - నేపాల్ సంబంధాలు

ఉభయదేశాల మధ్య సంబంధాలను సమీక్షించే నిమిత్తం భారత - నేపాల్ ప్రభుత్వాల దౌత్యరంగంలో సంప్రదింపులు కొనసాగిస్తున్నాయని విదేశాంగమంత్రి శ్రీ చావన్ వెల్లడించారు

ప్రధాని సోవియట్ పర్యటన తేదీ

ప్రధాని శ్రీమతి గాంధీ సోవియట్ పర్యటన తేదీలు ఇంకా నిర్ణయించబడలేదని విదేశాంగశాఖ డిప్యూటీమంత్రి శ్రీ బిపిన్ పాల్‌దాస్‌వెల్లడించారు

షిప్పింగ్ కార్పొరేషన్ లాభాలు: 1973-74లో భారతషిప్పింగ్ కార్పొరేషన్‌కు దాదాపు 14 కోట్లు లాభాలు వచ్చాయని నౌకాశాఖ స్టేట్ మంత్రి శ్రీ త్రివేది వెల్లడించారు.

అయిదవ ప్రణాళిక కాలంలో మరో 32 నౌకలకు ఆర్డర్లు ఇవ్వడానికి కార్పొరేషన్ నిర్ణయించిందన్నారు

సీనియర్ ఆఫీసర్ల కమిటీ ఏర్పాటు

రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 28

మారిపోతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి పద్ధతులను రూపొందించే విషయమై సలహాలు యివ్వడానికి కేంద్రం సీనియర్ ఆఫీసర్లతో కమిటీని నియమించిందని పరిశ్రమల, పౌరసరఫరాల మంత్రి శ్రీ పాయ్ నేడు రాజ్యసభలో వెల్లడించారు

వివిధ పరిశ్రమల్లో పరస్పర సహకారానికి గల అవకాశాలను పరిశీలించేందుకు త్వరలో సోవియట్ నిపుణుల బృందం ఇక్కడకు రానున్నదని సోవియట్ నిపుణులు భారత సీనియర్ ఆఫీసర్ల కమిటీ సంయుక్తంగా పని ప్రారంభిస్తాయని మంత్రి తెలిపారు

పరిశ్రమల అభివృద్ధి చట్టానికి సవరణ

పరిశ్రమల అభివృద్ధి (1951) చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన సమగ్ర ప్రతిపాదనలను ప్రస్తుతంప్రభుత్వం పరిశీలిస్తున్నది, పరిశీలన ముగియగానే సవరణబిల్లును పార్లమెంటుకు ప్రతిపాదించడం జరుగుతుందని పరిశ్రమలశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి పి. మౌర్య నేడు రాజ్యసభలో వెల్లడించారు

పాక్ గూఢచారుల అరెస్టు

1973 జనవరి 1974 అక్టోబరు మధ్య జమ్ముకాశ్మీర్ రాష్ట్రంలో 68 మంది పాక్ గూఢచారులను అరెస్టుచేయడం జరిగిందని, అందులో ఒక్కరిని కూడా స్వదేశానికి తరలించలేదని హోం మంత్రి బ్రహ్మానందరెడ్డి తెలిపారు

శాస్త్రీయ ప్రణాళికలు

ఇప్పటికి తమిళనాడు ఉత్తరప్రదేశ్ బీహార్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు మాత్రమే శాస్త్రీయ ప్రణాళికలను కేంద్రానికి సమర్పించాయని నేడు రాజ్యసభలో తెలుప బడింది

100కి పైగా ఇరిగేషన్ ప్రాజెక్టులు నిల్చిపోయిన స్థితి

న్యూఢిల్లీ, నవంబరు 3

అంతర్ రాష్ట్ర వివాదాల కారణంగా 100 ఇరిగేషన్ ప్రాజెక్టులు నిల్చిపోయాయి

ఈ వివాదాలకు సంబంధించిన కేసులు జల విద్యుత్ కమిషన్ పరిశీలనలో ఉన్నాయి

ఇందులో 50 కి పైగా గోదావరి నదికింద పాతికకుపైగా కావేరికింద, మరో 11 ప్రాజెక్టులు నర్మదా నదికిందా ఉన్నాయని అధికార వర్గాలు వెల్లడించాయి.

కొట్టాయం నవంబరు 30

కొట్టాయంకు 12 కిలోమీటర్ల దూరానగల అయ్మార్‌కున్నంలో జరిగిన ప్రయివేట్ బస్సు ప్రమాదంలో 12 సంవత్సరాల బాలుడు శ్రీ అశోకన్ అనే విద్యార్థి మృతిచెందాడు మరో ఇద్దరు గాయపడ్డారు గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్పించారు

సూత్రబద్ధ విధానం మేరకే చైనాతో సంబంధాలు

— పొడ్గార్నీ వివరణ

దుషాంబే నవంబరు 30

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభ రూపొందించిన సూత్రబద్ధ విధానం ప్రాతిపదికపై చైనాతో మామూలు సంబంధాల ఏర్పాటుకు ప్రయత్నించడం జరుగుతుందని అధ్యక్షుడు పొడ్గార్నీ నిన్న యిక్కడ స్పష్టీకరించారు

తజికిస్తాన్ రిపబ్లిక్ 50వ వార్షికోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విధంగా వివరించారని టాస్ తెలిపింది

అయితే మావోయిస్టు సిద్ధాంత, ఆచరణలను ఎండగట్టడం మానివేదిలేదని పొడ్గార్నీ స్పష్టీకరించారు

చైనాపట్ల మా వైఖరిని పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నెవ్ ఇటీవల మంగోలియా రిపబ్లిక్ ఉత్సవాల సందర్భంగా ప్రసంగిస్తూ మరోమారు వ్యక్తీకరించారని ఆయన అన్నారు

చైనా నాయకుల మాటలు వింటే వారు సోవియట్‌తో మామూలు సంబంధాలు కోరుకొంటున్నట్లే కనబడుతుందని, నిజానికి వారి మాటలకూ, చేతలకూ మధ్య పెద్ద అగాధం వున్నదని బ్రెజ్నెవ్ చెప్పిన విషయాన్ని పొడ్గార్నీ ఉటంకించారు.

'నూనె కొరత దుర్దశ గడచింది'

మాలవ్యా ఆశాభావం

బరోడా నవంబరు 30

నూనె కొరత దుర్దశ ఇక గడిచినట్లేనని, దేశంలోని నూనె నిక్షేపాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా దేశం ఆర్థికంగా పురోగమించే అవకాశాలున్నాయని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ కె డి మాలవ్యా నేడిక్కడ ఆశాభావం వ్యక్తం చేశారు.

రు 11½ కోట్ల ఖర్చుతో నిర్మించనున్న కాస్టిక్‌సోడా, క్లోరిన్ తయారీ ఫ్యాక్టరీకి శంకుస్థాపనచేస్తూ ఆయన పై విధంగా అన్నారు

బొంబాయి హైస్ట్రక్చర్‌లో నూనె అనిలవాయువు కమిషన్ ఆధ్వర్యాన జరుగుతున్న నూనె అన్వేషణ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ మన యువ, సాంకేతిక నిపుణుల ఇంజనీర్ల కృషికి తగిన ఫలితం త్వరలోనే లభిస్తుందన్నారు

చంద్రిక పత్రిక సిబ్బంది సమ్మె

కోజికోడ్ నవంబరు 30

కేరళముస్లింలీగ్ దినపత్రిక 'చంద్రిక'లో పనిచేసే మొత్తం సిబ్బంది నిన్న రాత్రి అకస్మికంగా సమ్మె చేశారు పెక్కు సంవత్సరాలుగా పత్రికలో పనిచేస్తూవున్న వారిని ఖాయపరచాలని వారు ప్రముఖంగా డిమాండ్‌చేస్తూ వున్నారు

వారి కోర్కెల పత్రాన్ని కొన్ని మాసాల క్రితం చంద్రిక పత్రికా బోర్డుకు అందజేశారు సిబ్బంది కోర్కెలను పరిశీలించి నివేదికను రూపొందించడానికై బోర్డు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది ఆ ఉపసంఘం చేసిన సిఫారసులు తమకు ఆమోదయోగ్యంగాలేవని ఉద్యోగుల సంఘం ప్రతినిధి తెలియజేశారు.

మెట్రిక్ పరీక్షా ఫలితాలు

విశాఖపట్నం, నవంబరు 30

సెప్టెంబరులో జరిగిన మెట్రిక్యులేషన్ ఓల్డ్ రెగ్యులేషన్స్, న్యూ రెగ్యులేషన్స్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నంబర్లను ఈ దిగువ ప్రచురిస్తున్నాము

స్థలాభావంవల్ల పార్టులవారి ఫలితాలు ప్రకటించలేక పోతున్నాము

ఓల్డ్ రెగ్యులేషన్స్

మొదటి తరగతి: 79

రెండవ తరగతి: 291 388

మూడవ తరగతి: 38 45 58 89 133 134 158 242 272 293 310 329 338 337 372 403 410 411 415

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి

18 ఎ 50 53 85 94 138 166 168 ఎ 200 202 211 229 407 420 422 444 448 452 468 487 ఎ 502

ఈ క్రింది నంబర్ల ఫలితాలు నిలుపు చేయబడినవి

55 86 362 467

న్యూ రెగ్యులేషన్స్

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు

మొదటి తరగతి: 1580 85 3543 4081 4131- ఎ.

రెండవ తరగతి: 1049 118 211 490 667 74 722 914 15 31

2263 370 425 508

3548 646 992

మూడవ తరగతి 1004 07 34 ఎ 35 37 43 62 85 105 377 92 93 403 05 06 08 25 42 56 93 98 575 87 627 29 30 32 37 బి 41 43 46 48 54 55 63 64 68 73 73 ఎ 77 81-ఎ 713 82 915-ఎ 17 19 20

2078 85 124 230 31 58 64 79 87 88 92 426 29 32 34 35 37 40 46 47 48 510 30 41 63 70 71 81 84 96 605 07 08 16 83 722 84 [illegible] 910 48 53 64

3032 82 92 104 13 16 28 242 55 362 65 67 69 76 408 20 539 50 56 74 76 77 78 89 93 94 601 18 47 55 809 18 21 23 30 50 60 92 912 91 99- 4002 03 04 05 72 73 77 80 88 94 103 13-ఎ 22 23 32 319

ఈ క్రింది నంబర్ల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి.

1024 27 51 92 94-ఎ 97-ఎ 107 15 32 37 47 79-ఎ 95 212 52 331 41 80 ఎ 413 ఎ 14 23 84 508 04 44-బి 48 77 610 50 719 93 803 16 52 83 913 04 ఎ 2087 43 44 48 49 49-ఎ 49-బి 51 53 54 54-ఎ 127 67 85 210 37 78 384 89 400 06 16 529 40 88 612 16 ఎ 29 756 73 85 94 860 72 89 932 61 67 ఎ 69 3004 14 24 27 30 85 118 215 34 52 67 69 78 80 82 88 89 340 70 81 83 84 85 92 400 01 05 41 53-ఎ67 87 557 62 64 67 649-ఎ 50 61 53 87 744 827-ఎ 35 922 29-ఎ 31-ఎ 35 ఎ 60 62 70 78-ఎ 82 82-ఎ 83 ఎ 84-బి 4028 151 53 55 57 59 61 62 72 220 96 308

1067 90 97 120 47-ఎ 61 08 75 77 80 84 90 94 254 78 405 ఎ 11 704 08 11 807 13 2012 38 72 408 78 724 32 3121 31 32 78 317 79 551 61 91 633 49 705 38 804 85 900 53 4098 119 15 16 31 నంబర్ల ఫలితాలు నిలుపుచేయబడినవి.

అభ్యర్థుల మార్కుల పత్రాలు డిసెంబరు 9 న పంపబడతాయి.

సభలు-సమావేశాలు

తెలంగాణా రచయితల సంఘం, మెదక్ జిల్లా రచయితల సంఘాల కార్యవర్గ ఎన్నికలు 1974 డిసెంబరు 1వ తేదీ ఉదయం సిద్ధిపేటలో జరుగుతాయి.

• • •

బందరు శాఖా ప్రజానాట్యమండలి సదస్సు డిసెంబరు 4 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు కప్పలదొడ్డిలో జరుగుతుంది. జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు కొడాలి ఆదిశేషయ్య, వీరా తదితరులు ప్రసంగిస్తారు రాత్రి 7-30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి.

యుగోస్లావియా 'జోజా హైహెలావిక్'
నృత్య బృందం
రవీంద్రభారతిలో 1974, డిసెంబరు 1, 2 తేదీలలో
సాయంత్రం 6-30 గంటలకు
ఆకర్షణీయమైన జానపద నృత్య ప్రదర్శన
టికెట్ల ద్వారా ప్రవేశం
రేట్లు. రు. 10, రు. 5, రు. 3
1974 నవంబరు 28 నుండి దిగువ ప్రదేశాలలో
అడ్వాన్సు బుకింగ్
1. రాష్ట్ర సమాచార కేంద్రం
గృహకల్ప ఆవరణ
ముక్రంజాహీ రోడ్డు, హైదరాబాదు.
ఉ 9 గంటల నుండి రా. 7 గంటల వరకు
2. రవీంద్రభారతి
1974 డిసెంబరు 1, 2 తేదీలు
ఉ 11 గంటల నుండి

ఏ రోజయినా పొదుపు రోజే
అయినా....

పొదుపు చేయాలని మీరు నిర్ణయించుకుంటే జీతపు రోజు మీకొక అవకాశం మాత్రమే పొదుపు చేయాలని నిర్ణయించుకొనకపోతే జీతపు రోజులు ఖర్చు రోజులుగా మాత్రమే మిగిలిపోతాయి

పొదుపు చేయాలి అని నిర్ణయించుకున్నప్పుడు (ఇప్పుడే ఎందుకు కాకూడదు?) పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్లను గుర్తు తెచ్చుకోండి ఈ ఖాతాలో నెలకు 10 రుల చొప్పున డిపాజిట్ చేస్తే 5 సంవత్సరాలలో అది 750 రు లవుతుంది అంటే 9 35% చక్రవడ్డీ లభించినట్లవుతుంది

మీరు క్రమం తప్పకుండా రెండేండ్లు పొదుపు చేస్తే మీకొక చిన్న భీమా ఉంటుంది ఖాతాదారు అకాల మరణం చెందినప్పుడు, మిగిలిన వాయిదాల చెల్లింపుతో నిమిత్తం లేకుండా పూర్తి మొత్తం 750 రు లకు హామీ ఉంటుంది

వివరాలకు సంప్రదించండి
మీకు అతి దగ్గరలోని తపాలాఫీసు

నేషనల్ సేవింగ్స్ ఆర్గనైజేషన్
పోస్టు బాక్సు నం 96,

జి. డి. ఆర్. ప్రధాని షిండర్మన్‌కు హార్దిక స్వాగతం

భారత్-జి.డి.ఆర్. సంబంధాలలో నూతన వెల్లువ

మన ప్రభుత్వ ఆహ్వానంపై జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రధాన మంత్రి హెరస్ట్ షిండర్మన్ మన దేశంలో 5 రోజుల పాటు పర్యటన జరపడానికి రావడం ఎంతో హర్షణీయమైనది

ఈ విధంగా మనదేశ ప్రజలు ఈ సంవత్సరంలోనే గౌరవనీయులైన అతిధికి స్వాగతం పలికే అవకాశం కలిగింది ఈ సంవత్సరం అని పేర్కొనడానికి కారణం జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ 25వ వార్షికోత్సవం భారత జి డి ఆర్ సంబంధాల 20 వ వార్షికోత్సవం ఈ సంవత్సరంలోనే జరిగాయి గత 25 సంవత్సరాలుగా శాంతియుత సహజీవనం సమిష్టి భద్రత సూత్రాలపై యుద్ధ నివారణకి అంకితమైన శాంతి స్థాపనకు కృషిచేస్తున్న యూరప్‌ను శాంతి ఖండంగా చేయడానికి శోభనస్వాని కృషిచేస్తున్న జర్మన్ గడ్డపై మొట్టమొదటి సోషలిస్టు వ్యతిరేక శాంతిని వాంఛించే సోషలిస్టు దేశాధినేతగా ఆయనను మనం ఆహ్వానిస్తున్నాం

రాజ్యాలమధ్య శాంతి స్నేహాలకు ప్రగతికోసం జీవితాన్ని అంకితం చేసిన శ్రమజీవి విప్లవవాదిగా మనం ఆయనను ఆహ్వానిస్తున్నాం హిట్లర్ కాన్సన్‌ట్రేషన్ క్యాంప్‌లలో ఘోరమైన హింసలకు గురయి కూడా తన ఆశయాలను అసలు వదలిపెట్టని సాహసం సామ్రాజ్యవాదాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటవీరుడిగా మనం ఆహ్వానిస్తున్నాం

ఉభయ దేశాల ప్రయోజనాలకు దానితో పాటే ప్రపంచ ప్రయోజనాలకు దారితీసే భారత్ జర్మనీ సంబంధాలు గట్టి పడుతున్న తరుణంలో జరుగుతున్న ఈ పర్యటన సరైన సమయంలో జరుగుతున్న పర్యటన

ఈమధ్య జరిగిన వ్యాపార ఒప్పందం 1975 సంవత్సరంలో రు 100 కోట్ల మేరకు వాణిజ్యం జరగడానికి అవకాశం కల్పించింది గతంలోని అంకెలను పరిశీలిస్తే యిది ఎంత ప్రాముఖ్యమైనదో అర్థమవుతుంది 1964 ఏప్రిల్ 1965 మార్చిలో (రూపాయి విలువ పడిపోక ముందు) రు. 27 లక్షలు 1972 ఏప్రిల్ 1973 మార్చికు రూ 34కోట్లు, 1974లో రు 82 5 కోట్లు

ఉభయ దేశాలమధ్య పెరిగిన యీ వాణిజ్యమే కాకుండా ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాలు మన ఆర్థిక వ్యవస్థకు అనేక లాభాలను కలుగజేస్తాయి

తూర్పు జర్మనీతో మన వాణిజ్యం రూపాయలలో చెల్లింపు పద్ధతిపైనే జరుగుతుంది కాబట్టి మన విదేశీ మారక నిధులపై ఎటువంటి భారం ఉండబోదు ఇరు దేశాల మధ్య వాణిజ్య ఆర్థిక సంబంధాలవల్ల పెట్టుబడిదారీ దేశాలపై మన దేశం ఆధారపడకుండా ఉండేలా చేయడానికి సహాయపడుతుంది మన దేశం ఆర్థికస్వాతంత్ర్యం పొందడానికి దోహదకారిగా ఉంటుంది బహుళజాతి కార్పొరేషన్ల సామ్రాజ్యవాద దాడుల వ్యతిరేకంగా పోరాడుటకు మన దేశంలో ప్రభుత్వరంగం పురోభివృద్ధికి సహాయకారిగా ఉంటుంది.

1973 అక్టోబర్ 17 వ న్యూఢిల్లీలో భారత ప్రణాళికా మంత్రి శ్రీ డి పి ధర్ జర్మనీ ప్రణాళికా కమిషన్ ఛైర్మన్ జి మచు ఎరిర్ లు సంతకాలు చేసిన వ్యాపార ఒప్పందం యంత్ర నిర్మాణం, నౌకా నిర్మాణం, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ మైనింగ్ రసాయనాలు పెట్రో రసాయనాలు ఫార్మాస్యూటికల్స్ ఆహార ఉత్పత్తులు, వ్యవసాయం లాంటి ముఖ్య రంగాలకు దీర్ఘకాలిక సహకారానికి

శ్రీ జి. కాట్రగడ్డ

అఖిలభారత ఇండో జి డి ఆర్ మైత్రీమండలి ప్రధాన కార్యదర్శి



జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ హొనెక్కర్‌తో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి సంభాషిస్తున్న దృశ్యం

జర్మన్ ప్రజాతంత్రరిపబ్లిక్ (తూర్పుజర్మనీ) ప్రధాని షిండర్మన్

హెరస్ట్ షిండర్మన్ జీవిత సంగ్రహం

హెరస్ట్ షిండర్మన్ 1915 సెప్టెంబరు 5 వ తేదీ డ్రెస్‌డెన్‌లో జన్మించారు వీరి తండ్రి జర్మన్ సోషల్ డెమొక్రటిక్ పార్టీ సంక్షేమశాఖ అధ్యక్షులు, జర్మన్ రీచ్‌స్టాగ్ (పార్లమెంటు) సభ్యులు

హెరస్ట్‌షిండర్మన్ 1929 లో కమ్యూనిస్టు యూత్‌లీగ్ (కెజెవిడి) లో చేరారు 1932 నుండి 1933 వరకు లీగు డ్రెస్‌డెంశాఖ అధ్యక్షులుగాఉన్నారు ఫాసిస్ట్ నియంతృత్వం అధికారంలోకిరావటంతో హెరస్ట్ షిండర్మన్ రహస్యజీవితంలోకి వెళ్ళి యూత్‌లీగ్ రాజకీయ కృషిని కొనసాగించారు 1933 లో ఆయనను అరెస్టుచేసి 9 నెలలు జైలుశిక్ష విధించారు తిరిగి 1935 లో ఫాసిస్టు న్యాయాధికారులు "పెద్ద కుట్ర" చేశారన్న నేరారోపణతో ఆయనకు 6 సంవత్సరాలు కఠినశిక్ష విధించారు 1945 వరకు హెరస్ట్ షిండర్మన్ వాల్డీమ్ జైలులోను సచ్‌సెన్ హౌసెన్ మౌతిసెన్‌నాజి కాంసెంట్రేషన్ క్యాంపులలోను నిర్బంధంలో ఉన్నారు

నాజీయిజం కూలద్రోయబడిన తరువాత హెరస్ట్ షిండర్మన్ తన స్వస్థలమైన డ్రెస్‌డెన్ పట్టణంలో తన కార్యకలాపాలను ప్రారంభించారు కమ్యూనిస్టుపార్టీ పత్రిక సాయెంషె ఓల్కస్ జైటుంగ్ ప్రధాన సంపాదకునిగా పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీ (కెపిడి) సోషల్ డెమొక్రటిక్ పార్టీ (యస్ పి డి) జర్మనీ సోషలిస్టు యూనిటీ పార్టీగా (యస్ ఇ డి) విలీనమయ్యే క్రమానికి దోహదకరంగా కృషిచేశారు 1946 నుండి 1947 వరకు చెమ్‌నిట్జ్‌రొసెడ్ ఎత్రిక ఒల్‌కషెమ్మె ప్రధాన సంపాదకునిగా పనిచేశారు చెమ్‌నిట్జ్ రదుపరి లైప్‌జిగ్ జిల్లా సిడ్ కార్యవర్గాల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఈప్రధాన పారిశ్రామిక కేంద్రాలలో ఫాసిస్టు వ్యతిరేక ప్రజాతంత్ర పరివర్తనను గట్టిగా బలపరిచారు

1950 నుండి 53 వరకు హాల్లెలో 'ఫ్రైహీట్ దినపత్రికకు ప్రధాన సంపాదకునిగా పనిచేశారు

1954 నుండి 1963 వరకు హెరస్ట్ షిండర్మన్‌సిడ్ కేంద్ర కమిటీ ప్రచార విభాగాధిపతిగా పని చేశారు

పెంపొందుతున్న సోషలిస్టు సమాజ అవసరాలకు అనుగుణంగా సోషలిస్టు పత్రికల రేడియో టెలివిజన్ సామర్థ్యాన్ని పెంపొందించటంలో హెరస్ట్ షిండర్మన్‌కు నిర్ణయాత్మకమైన వాటా ఉంది సిడ్ 5 వ మహాసభ ఆయనను సిడ్ కేంద్ర కమిటీ కాండిడేట్ సభ్యునిగా ఎన్నుకుంది కార్మికవర్గ నాయకుడు, దశాబ్దాల పోరాట చరిత్రగల షిండర్మన్‌ను 1963 లో జరిగిన పార్టీ 6 వ మహాసభ కేంద్ర కమిటీ సభ్యులుగా సిడ్ కేంద్ర కమిటీ రాజకీయ విభాగం కాండిడేట్ సభ్యునిగా ఎన్నుకున్నది

నాటినుండి పార్టీ సమిష్టి నాయకత్వంలో హెరస్ట్‌షిండర్మన్ జిడిఆర్‌లో సర్వతో ముఖంగా సోషలిజం నిర్మాణ దిశగా పార్టీ యొక్క మార్క్సిస్ట్ లెనినిస్టు-విధానాన్ని అమలు జరపడానికి క్రియాశీలమైన కృషి చేశారు 1963 ఫిబ్రవరిలో హెరస్ట్‌షిండర్మన్ హైజ క్రంటిసిడ్ కార్యవర్గం ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు 1967 లో జరిగిన సిడ్ 7 వ మహాసభలో సిడ్ కేంద్ర కమిటీ రాజకీయ విభాగ సభ్యునిగా ఎన్నికయ్యారు

హాలెకంట్రీ సిడ్‌శాఖ బలాన్ని ఆధారం చేసుకుని షిండర్మన్ రసాయనిక పరిశ్రమ అభివృద్ధిపైన, క్లిష్టమైన నిర్మాణ పథకాల పరిపూర్తికి, కార్మికవర్గానికి హాలె కేంద్రములోని రసాయనిక పరిశ్రమ కార్మికులందరికి ఎదురౌతున్న సాంఘిక సాంస్కృతిక సమస్యల పరిష్కారానికి తన కృషిని కేంద్రీకరించారు లియునా - 2 రసాయనిక పరిశ్రమ నిర్మాణం 1963 లోసిడ్ కేంద్ర కమిటీ రాజకీయ విభాగం నిర్ణయానుసారం రసాయనిక కార్మికుల కొరకు హాలె పట్టణానికి జంటగానే యున్నదత్ పట్టణ నిర్మాణంతోను, హాలె దెహ మెర్‌సెబర్గ్ నగర కేంద్రాల పునర్నిర్మాణములోను కీర్తిసిన పారిశ్రామిక ప్రాంతమైన హాలె యీర్‌సెబర్గ్‌లో ఆధునిక కమ్యూనికేషన్స్ నెలకొల్పడంతోను కార్మికవర్గ విప్లవ సాంప్రదాయాలను పెంపొందించుటతోను సోషలిస్టు వ్యవసాయ అభివృద్ధిలోను వీరికి విడదీయరాని సంబంధం ఉంది

1971 మే 12 న షిండర్మన్ జి డి ఆర్ ప్రధాన ఉప ప్రధాన మంత్రిగా నియమితులయ్యారు ప్రజలభౌతిక, సాంస్కృతిక జీవన ప్రమాణాలను నిరంతరాయంగా పెంపొందించాలని సిడ్ 8 వ మహాసభ ఆమోదించిన ప్రధాన కర్తవ్యాన్ని ఆచరణలో పెట్టటానికి ఆయన తన కృషి కేంద్రీకరించారు

1973 అక్టోబరు 3 వ తేదీన పీపుల్స్ ఛాంబర్ (పార్లమెంటు) ఆయనను మంత్రి మండలి అధ్యక్షునిగా ఎన్నుకున్నది ఆయన 1963 నుండి జి డి ఆర పీపుల్స్ ఛాంబర్ సభ్యునిగా ఉన్నారు

తన నిపుణతకు గుర్తింపుగా హెరస్ట్ షిండర్మన్‌కు ఉన్నత అధికార పతకాలు బహూకరింపబడ్డాయి అందులో పేట్రియాటిక్ ఆర్డర్ ఆఫ్ మెరిట్" బంగారు, వెండి వి ఐ లెనిన్ శతజయంత్యుత్సవ స్మారక పతకం లేబర్ ఆర్డర్ పతకం, ఫాసిస్టు వ్యతిరేక యోధుల పతకం వగైరాలున్నాయి

శ్రామిక ప్రజల సోషలిస్టు ప్రజాస్వామిక దేశం

కార్మికులు - రైతుల అధికారానికి ప్రతిరూపంగా జి డి ఆర్ అస్తిత్వాన్ని పొంది, సోషలిస్టు రాజ్యంగా స్థిరపడింది జి డి ఆర్ స్థాపనతో జర్మన్ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది కార్మికులు రైతులు, మేధావివర్గ సభ్యులు ఇతర శ్రామికప్రజలందరూ స్వంత ప్రయోజనాలను నెరవేర్చుకొనేందుకు మొటమొదటగా తమకుతామే ఏర్పరచుకున్న రాజ్యం ఇది శతాబ్దాల తరబడి సంతరించిన మహోన్నత సాంప్రదాయాలను జర్మన్ ప్రజల పాత పోరాట సాంప్రదాయాలను, మధ్య యుగాల నాటి రైతాంగ తిరుగుబాటు పోరాటం 18–19 శతాబ్దాల ఉజ్వల ప్రజాతంత్రవాదుల పోరాటం జర్మన్ కార్మికవర్గము, చివరగా ఫాసిస్ట్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటనోద్యమం ఆకాంక్షలను నెరవేర్చడానికి జి డి ఆర్ ప్రభుత్వం ఆరంభం నుండి నెరవేర్చింది. జి డి ఆర్ ప్రభుత్వం ఏర్పడి శాంతి, ప్రజాస్వామ్య సోషలిస్టు రాజ్యంగా స్థిరపడింది

కార్మిక ప్రజల రాజకీయాధికారం

జి డి ఆర్ లో రాజకీయ అధికారాన్ని మొత్తంగా ప్రజలే అమలు చేస్తారు ఈ అధికారం వాస్తవికమైంది కార్మికవర్గ నాయకత్వ పాత్ర, సహకార రైతాంగం మేధావులు ఇతర శ్రామిక ప్రజలతో దానిఐక్యత తన్న సోషలిస్టు మూలసూత్రాలపై యిమిడివుంది ఉత్పత్తి సాధనాలపై సోషలిస్టు యాజమాన్యం అత్యంత ఆధునికశాస్త్ర విజ్ఞానానికిఅనుగుణంగా సోషలిస్టు అభివృద్ధి ప్రణాళికపై యిది ఆధారపడివుంది ఒక మనిషిని మరొక మనిషి దోచుకోవడం శాశ్వతంగా రూపు మాపబడింది ప్రజల సంక్షేమానికి వారి శాంతియుత జీవన పరిరక్షణకు, వ్యక్తిత్వ అభివృద్ధి హుందాతనం జీవన ప్రమాణాలలో ప్రణాళికా బద్ధమైన పెరుగుదల పరిరక్షణకు ఈ అధికారం పనిచేస్తుంది పౌరుల హక్కులకు హామీ, ప్రత్యేకించి ప్రభుత్వ అధికారం ద్వారా సామాజికాభివృద్ధి మార్గ నిర్దేశనలో వారి సహకారం అన్నది జి డి ఆర్ రాజకీయ అధికార స్వభావం, లక్ష్యంలో నే యిమిడివుంది.

పౌరులు తమ హక్కులను అన్నిటికి మించి సకల ప్రజా సామాజిక జీవన రంగాలను అన్ని స్థాయిల నాయకత్వాన్ని రూపొందించడానికి సంపూర్ణ బాధ్యతగల వారి ప్రాథమిక హక్కును వినియోగించడాన్ని సోషలిస్టు ప్రజాస్వామిక వ్యవస్థ పరిరక్షిస్తోంది దీని ఫలితంగా ప్రభుత్వ శక్తులలో ప్రజా ప్రతినిధులకు ప్రముఖ స్థానం ఏర్పడింది సామాజిక జీవనంలోని అన్ని రంగాలలో పౌరుల క్రియాశీల సహకారానికి అవకాశం యేర్పడింది సోషలిసు సమాజ జీవన పరిస్థితులన్నీ ప్రజలే ఏర్పాటుచేసుకోవటం, తద్వారా ప్రతి పౌరుడూ తన సామాజిక బాధ్యతను గుర్తించి సమాజాన్ని రూపొందించడంలో తన యావత్ కర్తవ్యాన్ని నెరవేర్చేటట్లుగా చేయడంలోనే సోషలిస్టు ప్రజాస్వామ్య సారాంశం యిమిడి వుంది దీన్నిబట్టి సోషలిస్టు ప్రజాస్వామ్యం అంటే శ్రామిక ప్రజలు తమంతటతామే సకల సామాజిక రంగాలను ఆర్థిక జీవనానికి అనుగుణమైన ప్రణాళిక ప్రభుత్వము విద్య, సంస్కృతి, రూపొందించుకోవడం అందువల్ల యిటువంటి కార్యాచరణయుతమైన వాస్తవికమైన ప్రజాస్వామ్యం ఇది తీయని మాటలు రిక్త వాగ్దానాలు లేదా కల సముదాయాల ప్రజాస్వామ్యం కాదు పౌరులను ప్రజాస్వామ్యంతో అందరికీ సమాన న్యాయం అంటూ ఆచరణలో శ్రామిక ప్రజలకు పాక్షిక న్యాయం కలిగించేవని ప్రకటనలతో సోషలిస్టు ప్రజాస్వామ్యానికి ఎట్టి పోలికలేదు సోషలిస్టు ప్రజాస్వామ్యం జి డి ఆర్‌లో నిత్యజీవితంతో అంగుడపడి వుంది తర్ఫణలోను వుత్పత్తి ఎత కాలనుసారి శ్రామిక సంస్థల సహకారసంస్థల యితరసంస్థలలక్ష్యాలను రూపొందించటంలోను ఇది వ్యక్తమైంది ప్రజావాన జిలాలు మున్సిపాలిటీలు లేదాపట్టణాల నిరంతరాయ అభివృద్ధి గురించిన చర్చలలో ఇది ప్రతిబింబించింది సార్వత్రిక వోట్ల ద్వారా యుత ప్రజాతంత్ర ఎన్నికలు ముసాయిదా జాబితాపై ప్రజల చర్చలు, ఎన్నికైన ప్రతినిధులందరూ ఓటర్లుకు బాధ్యులై వుంటటం దీన్ని ధృవీకరిస్తుంది

56 శాతం డిప్యూటీలు. కార్మికులు, రైతులు

సోషలిస్టు ప్రజాస్వామ్య అభివృద్ధికి ప్రాథమికమైనవి, ప్రజా ప్రతినిధులసభలు మా ప్రజా ప్రతినిధుల సభలలో 2 లక్షల మందికిపైగా డిప్యూటీలు వున్నారు అందులో 56 శాతం వుత్పత్తిలో నిమగ్నమై వున్న కార్మికులు, రైతులు, న్యాయమూర్తులు, అమీనుల్లు ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన అధికారులలో కి వంతుమంది కార్మికవర్గానికి చెందినవారు మా రిపబ్లిక్ జనాభాలో 5 లక్షల మందికి పైగా ప్రజా ప్రతినిధుల సభల కమిషన్సు గ్రూపులలో పని చేస్తున్నారు ప్రభుత్వం సమాజ అజమాయిషీశాఖలలో 3 లక్షల మంది శ్రామిక ప్రజలు పనిచేస్తున్నారు ఓటు హక్కు కలిగినవారిలో ప్రతి 4 వ పౌరుడు సోషలిస్టు సమాజ మార్గ నిర్దేశక సంస్థల్లో ఏదో ఒక రూపంలో శ్రామికవర్గపార్టీలో ఎన్నుకోబడిన అధికారిగా, ట్రేడ్ యూనియన్సులో లేదా సోషలిస్టు యువజన సంఘంలో తమ యితర పార్టీలలో లేదా నేషనల్ ఫ్రంట్ కమిటీలలో యితర ప్రజా సంఘాలలో లేదా తల్లిదండ్రుల వుపాధ్యాయ అసోసియేషన్‌లలో కమిటీలలో గౌరవ హోదాలో పాల్గొంటున్నారు జి డి ఆర్ లో అత్యున్నతపెద్దప్రజాసంఘం ఫ్రీజర్మన్ ట్రేడ్ యూనియన్స్ కాన్ఫెడరేషన్ వీరితో సంప్రదించకుండా ప్రభుత్వ విధానానికి సంబంధించిన ఏ ముఖ్య నిర్ణయాలు తీసుకోబడవు లక్షలాది కార్మిక ప్రజలు సహకార క్షేత్ర రైతులు, శాస్త్రవేత్తలు యితర శ్రామిక ప్రజలు తమ సోషలిస్టు ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధం కలిగివుంటారు అన్ని రంగాలలో ప్రభుత్వ విధానాన్ని రూపొందించటంలో అమలు పరచటంలో మున్నెన్నటికన్నా చైతన్య యుతంగా క్రియాశీలంగా పాల్గొంటున్నారు 1965 తో పోల్చిచూస్తే "బ్రిగేడ్ ఆఫ్ సోషలిస్టు లేబర్ బిరుదు పొందినవారి సంఖ్య 18 70 440 నుండి 34 12 218 పెరిగింది మానవునికి ప్రాథమిక హక్కు అయిన పని హక్కు, విద్య సాంఘిక భద్రత, విశ్రాంతి వినోదం ఆరోగ్య పరిరక్షణ వృద్ధాప్యంలో జబ్బుపడినపుడు సహాయం ఇవన్నీ మా సోషలిస్టు రాజ్యంలో వాస్తవిక రూపం దాల్చాయి మహిళలకు సమానత్వం, రాజ్యాంగం హామీ యివ్వడమే కాక ఆచరణలో నెరవేర్చబడింది యువతరంపట్ల మా దేశం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నది

జి డి ఆర్ లో 25 సంవత్సరాల అభివృద్ధిలో అత్యంత గమనార్హమైన ఫలితం సోషలిస్టు వ్యక్తిత్వ అభివృద్ధి

డా॥ క్లావూస్ సోర్డనిక్

జి డి ఆర్ కౌన్సిల్ ఆఫ్ స్టేట్ సభ్యులు

ఎరిక్ హొనెక్కర్

(జర్మన్ సోషలిస్టు యూనిటీపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి)

స్వాతంత్ర్య పోరాటంపట జి డి ఆర్ సంఘీభావం

సామ్రాజ్య వలస, నయావలస వాదాలకు, జాత్యహంకారానికి వ్యతిరేకంగా ప్రజలు కొనసాగిస్తోన్న పోరాటాలలో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ ప్రజల పక్షం వహించే విశ్వసనీయమైన మిత్రుడుగా ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా పరిగణింపబడుతోంది ఇరవై మూడేళ్ళ క్రితమే-అనగా 1949 లో జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ సంస్థాపింపబడినప్పుడే అప్పటి ప్రధానమంత్రి ఆటో గ్రోటెవోహల్ సోషలిస్టు విదేశాంగ విధాన మూలతత్వాన్ని ప్రపంచ ప్రజలకు ఎరిగించారు ఆ సందర్భంలో ప్రపంచదేశాలన్నింటినీ సంబోధిస్తూ జి డి ఆర్ పంపిన ప్రకటనా పత్రంలో ఈ విషయాన్ని స్పష్టీకరించారు. అంతర్జాతీయ సంబంధాలలో స్వాతంత్ర్య సమానత్వాలను పరస్పరం గౌరవించడం ప్రాతిపదిక సూత్రాలుగా స్వీకరించి రూపొందింపబడ్డ సోషలిస్టు విదేశాంగ విధానం కార్మిక వర్గ అంతర్జాతీయతను ప్రాథమిక స్వభావ లక్షణంగా అవధరిస్తుందని ప్రకటించారు

సమస్త ప్రజలమధ్య శాంతి స్నేహాలు సమృద్ధం కావడమే ఈ సూత్రాల ధ్యేయమనికూడా తెలియచేశారు ఈ సూత్రాలను తన ఆచరణాత్మక విధానంద్వారా అమలు పరచడంవల్ల అంతర్జాతీయంగా జి డి ఆర్ ఈనాడు విముక్తి పోరాటాలు సలుపుతున్న ప్రజల ప్రశంసలకు పాత్రమైంది 1971 జూన్‌లో జరిగిన జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ (యస్ ఇ డి) కేంద్రకమిటీ ప్రథమ కార్యదర్శి ఎరిక్ హోనెక్కర్ ఈ ఎంపయాన్ని ప్రస్తావించి యిలా అన్నారు :

"శాంతి, జాతీయ స్వాతంత్ర్యాలకు అగ్రగామిగా నిలవడంవల్ల మన సోషలిస్టు రాజ్యం అంతర్జాతీయంగా తన సాధికారాన్ని పటిష్టవంతం చేసుకుంది ఈ విధానాన్ని సమస్త ప్రజానీకం, ముఖ్యంగా జాతీయ విముక్తి పొందిన ప్రజలు అధికాధికంగా గుర్తిస్తూ ప్రశంసిస్తున్నారు" హోనెక్కర్ ప్రకటన చాలా సముచితమైనదని భావిస్తున్నాను.

ఆ మహాసభలో పాల్గొన్న గినీ కేప్‌వర్డ్ దీవుల ఆఫ్రికన్ స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎ. కాబ్రల్ హోనెక్కర్ ఉద్ఘాటించిన వాక్యాలను రూఢిచేశారు. పోర్చుగీసు వలసపాలనకు వ్యతిరేకంగా సల్పిన పోరాటంలో గినీ బిసావ్ ప్రజలకు సమస్త సహాయాన్ని అందజేసిన జి డి ఆర్ పైజరిని ఆయన అత్యున్నతంగా అభినందించారు. తమ పార్టీకి సంఘీభావ కానుకలుగా జి డి ఆర్ ప్రజలు 50 వేల గణితశాస్త్ర పాఠ్య పుస్తకాలను అంద జేశారని తెలియజేస్తూ, ఆ కానుకలను తమ ప్రజలకు లభించిన అపూర్వ ఆయుధాలుగా ఆయన అభివర్ణించారు

డాక్టర్ హాన్స్ షార్ఫ్

(ఆఫ్రో ఆసియా సంఘీభావకమిటీ జి డి ఆర్)

భారత-జి.డి.ఆర్. సంబంధాల పూర్వాపరాలు

జి డి ఆర్ అవిర్భవించిన నాటినుండి ఆసియా దేశాల పట్ల ఆసక్తిని చూపుతూ వుంది. ఈ దేశాలతో మైత్రీ సంబంధాలను పెంపొందించుకొంటూ వుంది. ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశాల్లో భారత్ ప్రముఖమైనది అట్టి దేశంతో సంబంధాలను ఏర్పరచుకొనడంలో జి డి ఆర్ ప్రత్యేక ఆసక్తిని కనబర్చుతూవుంది. జి డి ఆర్ జాతుల స్వయం నిర్ణయ హక్కును సాంఘికాభివృద్ధిని సాధించడాన్ని బలపర్చుతూ వుంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూవుంది

సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగాఆసియా ప్రజలు జరిపే పోరాటాన్ని బలపర్చుతూ వుంది పై తెలిపిన అంశాలన్నీ జి డి ఆర్ విదేశాంగ విధాన ముఖ్య లక్షణాలు 1954 అక్టోబరు 16 న భారత జి డి ఆర్ దేశాల మధ్య వర్తక ఒడంబడిక జరిగింది ఆ చారిత్రాత్మకమైనరోజే ఉభయ దేశాల మధ్య మైత్రి దినంగా రూపు దాల్చింది ఆ నాటి నుండే ఉభయ దేశాల మధ్య బహుముఖంగా సంబంధాలు అభివృద్ధి చెందుతూ వున్నాయి

యూరప్ ఆసియా, మిగతా ప్రపంచంలో శాంతి పరిరక్షణకు వలసవాద అవశేషాల నిర్మూలనకు, సామ్రాజ్యవాదుల పీడనకు వ్యతిరేకంగా సాగే పోరాటం, విముక్తి చెందిన దేశాల రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యంకొరకు అన్ని దేశాల ప్రజల మధ్య శాంతియుత సహజీవనం, సమాన సహకారంకై సాగే సమిష్టి పోరాటం భారత-జి డి ఆర్ సంబంధాలను నిర్దేశిస్తుంది

అంతర్జాతీయ సంబంధాల మౌలిక సమస్యలలోను సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాపోరాటాల్లోనూ వ్యక్తమైన ఈ పరస్పర సంబంధాల ఐక్యత 1974 అక్టోబర్ 18 వ తేదీన భారత-జి డి ఆర్ దౌత్యసంబంధాలు ఏర్పాటు కావడంతో మరింత దృఢతరమైంది ఆ విధంగా యిది గుణాత్మకమైన ఉన్నత స్థాయికి స్నేహ సంబంధాలను తీసుకు వెళ్ళింది.

1959 జనవరిలో అనాటి జి డి ఆర్ ప్రధాని ఆట్టో గ్రోటెవాల్ భారతదేశం సందర్శించడంతో ఉభయదేశాల నాయకులు ప్రత్యక్షంగా సంభాషణలు జరుపుకోవడం ప్రారంభమయింది దానితో ఉభయ దేశాల పుష్కలి రాజకీయ లక్ష్యాలను గూర్చి ఉభయ దేశాల మైత్రీ పెంపుదలను గూర్చి మరింత అవగాహన చేసుకోవడానికి అవకాశం ఏర్పడింది భారత దేశ సందర్శన కాలంలో గ్రోటెవాల్ యీ క్రింది విధంగా తెలియజేశారు

నేను పెక్కుసార్లు ప్రధాని నెహ్రూతో సంభాషణలు జరిపాను ఏ శాంతియుత సహజీవన సిద్ధాంత ప్రాతిపదికపై భారత విదేశాంగ విధానం రూపొందింపబడిందో అట్టి సిద్ధాంతంపైనే జి డి ఆర్ విదేశాంగ విధానం కూడా రూపొందింపబడిందని నేను ఆయనకు తెలియజేశాను అంతేగాక ప్రతి దేశం ఈ సిద్ధాంతాన్ని ఆచరించుతూ మరొక దేశం యొక్క ఉద్దేశాన్ని అర్థంచేసుకోవాలి అంతర్జాతీయ రంగంలో తలెత్తే వివాదాలను పరస్పరం సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకోవాలని మన మిరువురం అంగీకరిస్తూవున్నాం "

ఈ మధ్య కాలంలో జర్మన్ సోషలిస్టు యూనిటీ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు అయిన ఆల్బర్ట్ హార్టెన్, జి. డి. ఆర్. విదేశాంగ మంత్రి ఒటోవింటర్, విదేశ వాణిజ్యశాఖ మంత్రి వ్రోస్ట్‌వెల్లి మొదలగు పెక్కుమంది జి డి ఆర్ నాయకులు భారతదేశంలో పర్యటించారు. వారు భారత ప్రభుత్వ నాయకులతో రాజకీయ సంభాషణలు జరిపారు ఈ సంభాషణలు నిరంతరం జరుగుతూనే వున్నాయి ప్రపంచ శాంతి పరిరక్షణ ఈ సంభాషణలో కీలక అంశంగా వుంటూ వుంది.

ఇరువురి ప్రయోజనాలకు వర్తక, శాస్త్రీయ, సాంకేతిక సహకారాల మార్పిడి

శాస్త్రీయ సాంకేతిక సహకారాలపై గత కొద్ది సంవత్సరాలుగా భారత, జి డి ఆర్‌లు అనేక ఒప్పందాలు చేసుకుంటున్నాయి ఆర్థిక సంబంధాల పరిమాణము, గుణము నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి ముఖ్యంగా 1971 లో దీర్ఘకాలిక వర్తక ఒప్పందం నుండి ఈ పురోగతి కన్పిస్తుంది ప్రస్తుతం ఉభయదేశాల మధ్య వరకుల మార్పిడి విలువ రూ 690 మిలియనులు ఉంటుంది ఈ విలువ1954 లో జరిగిన వర్తకపు విలువకు పదింతలు ఉంటుంది

ఈ విలువను మరింత పెంచడానికి నవంబరు 23, 1973 న ఇరు దేశాల మధ్య ఒప్పందం జరిగింది.

భారతదేశానికి జి డి ఆర్ ఇతర వస్తువులతోపాటు పాలిగ్రాఫిక్ యంత్రాలు, కార్డిసెన్సర్స్, వ్యవసాయ యంత్రాలు, ఆహార పదార్థాల పరిశ్రమల యంత్రాలు, మెషీన్ టూల్స్, ఎరువులు, శాస్త్రీయ పరికరాలు ఎగుమతి చేస్తుంది

భారతదేశం జి డి ఆర్ కు మైకా టీ, సుగంధ ద్రవ్యాలు ఫిట్టింగ్స్ టూల్స్ చెప్పులు బట్టలు ఎగుమతి చేస్తుంది

1974 ఆకురాలు కాలంలో జి డి ఆర్ ప్రణాళికా కమిషన్ ఛైర్మన్ ఆహ్వానంపై భారత ప్రణాళికా మంత్రి శ్రీ డి పి ధార్ జి డి ఆర్ రాజధానిని సందర్శించారు ఇరుదేశాలలోని ప్రణాళికా కమిషన్లు సహకారం చేసుకునే విషయంపై వీరిరువురూ ఒప్పందం చేసుకున్నారు

నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో డ్రేస్‌డెన్ సాంకేతిక విశ్వవిద్యాలయంలో నెహ్రూ విగ్రహానికి భారతీయ విద్యార్థులు, జి డి ఆర్ బాలలుపూలమాలవేస్తున్న దృశ్యం

భారత్-జి డి ఆర్. ల మధ్య వాణిజ్యం

(విలువ "మార్కు లలో")

సంవత్సరం	ఎగుమతి	దిగుమతి	మొత్తం
1955	13 5	5 6	19 1
1960	56 8	69 6	126 4
1963	105 9	102 0	207 9
1965	110 5	122 8	233 3
1968	133 5	143.2	276 7
1971	206 0	130 0	336 0
1974	130 9	75 6	206 5
1973	127 9	118 7	246 6

(జి డి ఆర్ గణాంక సమాచార పుస్తకం 1973 ఆధారంతో)

విద్యా సాంస్కృతిక రంగాలలో సహకారం

అక్టోబర్ 1974లో భారత విద్యా శాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ జి డి ఆర్ ను సందర్శించారు వీరి పర్యటన ఫలితంగా భారత-జి డి ఆర్ లు విద్యారంగంలో ముఖ్యంగా పాలిటెక్నిక్ విద్యా శిక్షణ, గణితం, ఇతర సైన్స్ సబ్జక్టులు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో సహకారానికి దోహదకారి అయ్యింది

1972 మార్చిలో న్యూఢిల్లీ-నవ్యగాంధీలో భారతీయ కళాఖండాలు ప్రదర్శించబడ్డాయి

1972 నవంబరులో భారత్‌లో పర్యటించిన బెర్లినర్ కామర్ ఆర్కెస్ట్రాకు అపూర్వ స్వాగతం లభించింది.

సెప్టెంబరు అక్టోబరు 1974 లో బెర్లిన్‌లో బొంబాయికి చెందిన ఇండియన్ థియేటర్ గ్రూప్ బ్రహ్మాండమయిన ప్రదర్శన ఇచ్చింది.

శాంతిమండలంగా హిందూ మహాసముద్రం

షిండర్మన్ సందేశం

విదేశ సైనికస్థావరాలకు వ్యతిరేకంగా హిందూ మహాసముద్రం శాంతిమండలంగా వుండాలని కోరుతూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ మంత్రిమండలి అధ్యక్షులు కామ్రేడ్ షిండర్మన్ పంపిన సందేశం యిలా వుంది :

గౌరవనీయ అధ్యక్షా :

మీ మహాసభ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వం తరపున ప్రజల తరపున మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

యావత్ ప్రపంచంలో శాంతి భద్రతలను పెంపొందించే బాధ్యతను స్వీకరించిన జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ఈ ఉన్నత లక్ష్యాలకు అనుకూలంగా సామాజిక శక్తులను క్రియాశీల మొనర్చేందుకు జరిగే అన్ని ప్రయత్నాలను బలపరుస్తుంది ప్రపంచ శాంతి సంఘం, ఆఫ్రో ఆసియన్ ప్రజా సంఘీభావ సంస్థ చొరవతో అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ఏర్పాటు చేసిన ఈ మహాసభ ఆసియాఖండంలో నిరంతరం వృద్ధిచెందుతున్న సామ్రాజ్యవాద వ్యతిరేక, శాంతి అనుకూల శక్తుల బలానికి హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలని ప్రజలందరి కృతనిశ్చయానికి గట్టి ప్రతిబింబం

ఆసియాలో సైనిక సంధులు అమెరికా బ్రిటిష్ సైనిక స్థావరాల అస్తిత్వం ఆసియాలో శాంతి పరిరక్షణకు సమిష్టి భద్రతా వ్యవస్థ ఏర్పాటుకు ప్రధానంగా ప్రతిబంధకాలను గత సంవత్సరం అక్టోబరులో జరిగిన ప్రపంచశాంతి మహాసభ స్పష్టంగా పక్కాణించింది

కాబట్టి, హిందూమహాసముద్రంలో బలవంతంగా సైనిక సాధనాల నిర్వహణ తమ విస్తరణద్వారా తమ ప్రపంచ వ్యూహాన్ని అమలు జరిపేందుకు ప్రయత్నించే సామ్రాజ్యవాద దేశాల లక్ష్యాలకు వ్యతిరేకంగా ఎల్లప్పుడూ మన పోరాటం పుద్దేశింపబడింది

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి యల్ ఐ బ్రెజ్నెవ్ భారతదేశ పర్యటన సందర్భంగా హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా మార్చాలని చేసిన ప్రతిపాదనను యు ఎస్ యస్ ఆర్ సోషలిస్టు శిబిరములోని ఇతర దేశాలతోపాటు జి డి ఆర్ బలపరుస్తుంది. సామ్రాజ్యవాద సైనిక స్థావరాలన్నిటిని రద్దు చేయాలని కోరే ప్రజల పక్షాన నిరంతరం నిలుస్తున్నాము అమెరికన్ అణ్వస్త్ర సైనిక స్థావరం నెలకొల్పబడనున్న డిగోగార్షియా నుండి అమెరికన్ సైన్యాలను వుపసంహరించాలన్న డిమాండ్ను మేము యెట్టి మినహాయింపు లేకుండా బలపరుస్తున్నాము

విదేశీ సైనిక స్థావరాలకు వ్యతిరేకంగా హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలని జరుగుతున్న ఈ అంతర్జాతీయ మహాసభ శాంతికి ప్రతికూలురైన వారి పథకాలను నిరోధించటానికి దక్షిణాఫ్రికా జాత్యహంకార ప్రభుత్వ సహాయంతో సైనిక స్థావరాలను అతోధికంగా విస్తరించటంద్వారా హిందూమహాసముద్రంపై ఆధిపత్యం చలాయించాలనే వారికి వ్యతిరేకంగా సకలశాంతి శక్తుల ఐక్యతను యింకా పటిష్టమొనర్చటానికి ప్రధానమైన దోహదకారికా గలదని జి డి ఆర్ ప్రభుత్వం పరిగణిస్తూంది.

అంతర్జాతీయ భద్రతనుయింకా పటుతరమొనర్చేందుకు తద్వారా యావత్ ప్రపంచంలో శాంతిని దృఢతరమొనర్చేందుకు ఈ మహాసభ దోహదం చేస్తుందన్న విశ్వాసంతో జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ ప్రభుత్వ పక్షాన ప్రజల పక్షాన మా సంఘీభావాన్ని మద్దతును తెలియ పరుస్తున్నాను



ఒక సమిష్టి వ్యవసాయ క్షేత్రం

అశోకా శాండల్ వుడ్
ఫేస్ టాల్కం & అల్బర్ప్స్ పౌడర్లు
నవయవ్వన శోభకు నిత్య నూతన సౌందర్యమునకు ఘుమఘుమలాడు పరిమళమునకు సాటిలేనివి
విజయా కెమికల్సు, మద్రాసు-7

యల్. ఐ. సి. నిధులు

న్యూఢిల్లీ నవంబరు 29

ప్రాంతీయ అసమానతలు తొలగే విధంగా ప్రణాళికాసంఘం ఆమోదంతో పెట్టుబడులు పెట్టాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ జీవితాభీమా సంస్థను కోరింది

అఖిల భారత స్థాయిలో పోల్చినపుడు యల్ ఐ సి కొన్ని రాష్ట్రాలలో చాల తక్కువ పెట్టుబడులు పెట్టిందని యల్ ఐ సి నిధుల వ్యవహారాన్ని పరిశీలించిన ఆర్థిక మంత్రిత్వ శాఖ కమిటీ అభిప్రాయ పడింది

రాష్ట్రాలలో అన్నిసంస్థలపై ఆధారపడి యల్ ఐ సి తన నిధులను తిరిగి అక్కడే పెట్టుబడి పెట్టటంవలనే ప్రాంతీయ అసమానతలు ఏర్పడ్డాయి

గృహనిర్మాణం పథకాలకు కేంద్రం సహాయం పొందని రాష్ట్రాలలో యల్ ఐ సి తన నిధులను అందుకు కేటాయించాలని కమిటీ కోరింది.

గురుత్వాకర్షణ శక్తి తగ్గుదల

న్యూఢిల్లీ, నవంబరు 29

అనంత విశ్వంలో వివిధ నభోమూర్తుల మధ్య నుండే గురుత్వాకర్షణ శక్తి తగ్గుతూ వున్నదని అందుచేత భవిష్యత్తులో చంద్రుడు మాయమయ్యే ప్రమాదం వున్నదని అమెరికన్ శాస్త్రవేత్త థామస్ సి వాన్ ప్లాండరన్, ఆయన అనుచర బృందం కొన్ని వారాల క్రితం తమ పరిశోధనా ఫలితాలను గూర్చి వెల్లడించారు

గురుత్వాకర్షణశక్తి తగ్గుదల అల్పాతి అల్పమేనని, ఈ తగ్గుదల ఏడాదికి కోటిలో ఒకవంతు మాత్రమేనని దీని ప్రభావం మానవాళి జీవితంపై చెప్పుకోతగ్గదిగా వుండదని అయితే గ్రహ గతులనుగూర్చి గురుత్వాకర్షణ శక్తిగూర్చి విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ రూపొందించిన సిద్ధాంతంతోపాటు పలువురి సిద్ధాంతాలు కూడా ఈ నూతన సిద్ధాంతం ప్రభావానికి గురికాక తప్పదని భావిస్తున్నారు

శాస్త్రవేత్తలు చంద్రగతినిగూర్చి చంద్రగ్రహణంగూర్చి అధ్యయనంచేస్తూ వాటి ఫలితాన్నిఆధారంచేసుకొని గురుత్వాకర్షణ శక్తి తగ్గుతున్నట్లుగా నిర్ణయానికి వచ్చారు

డాక్టర్ ప్లాండరన్ సిద్ధాంతాన్ని ధృవీకరించటానికి దూరదర్శకాల పరిశోధనలు జరుగుతూవున్నాయి దానిలో ఒకటి భూమి నుండి చంద్రగ్రహం క్రమంగా దూరంగా తొలగిపోవటం గురుత్వాకర్షణశక్తి వాస్తవంగా తగ్గిపోతూవుంటే భూమిపట్టునుండి చంద్రగ్రహం విడిపోవడం జరుగుతుంది

గురుత్వాకర్షణశక్తి తగ్గుదలను గూర్చి యింతకు పూర్వం కొందరు బ్రిటిష శాస్త్రవేత్తలు భారత శాస్త్రవేత్త డాక్టర్ జె వి నర్లీకర్ కూడా వెల్లడించారు

గురుత్వాకర్షణశక్తి తగ్గిపోవడంవల్ల భూపరిణామం పెరుగుతుందని ఈ పెరుగుదల శతాబ్దానికి ఒక సెంటీమీటరువరకూ వుంటుందని దానివల్ల భూగోళిక మార్పులు కూడా జరిగి, ఖండాలు కదలిపోవటం కూడా జరుగుతుందని శాస్త్రజ్ఞులు భావిస్తూవున్నారు

* * *

కేరళలో టైర్ల ఫ్యాక్టరీకి అనుమతి

త్రివేండ్రం నవంబరు 29

కేరళ రాష్ట్ర ప్రభుత్వ రంగంలో 20 కోట్ల రూపాయల వ్యయంతో టైర్ల ట్యూబుల ఉత్పత్తి ఫ్యాక్టరీని నిర్మించడానికి నిర్ణయం తీసుకొన్నట్లుగా ప్రభుత్వ సంస్థల కార్పొరేషన్ మంత్రి శ్రీ యస్ కె బాలకృష్ణన్ నిన్న యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాంకేతిక సహాయాన్ని విదేశాలనుండి స్వీకరించటం జరుగుతుందని ఆయన తెలియజేశారు

తన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫ్యాక్టరీ నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక నిర్ణయం తీసుకొనబడిందని ఆ సమావేశానికి పారిశ్రామిక మంత్రి శ్రీ టి వి థామస్ రవాణాశాఖా మంత్రి శ్రీ యం ఎన్ గోవిందన్‌నాయర్ రబ్బరుబోర్డు చైర్మన్ శ్రీ కె యం చాండీ హాజరయ్యారని ఆయన అన్నారు

ఐదు లక్షల టైర్ల ఉత్పత్తికి కేంద్రం నుండి లైసెన్సు పొందడం జరిగిందని మరొక ఐదు లక్షల టైర్ల ఉత్పత్తికి అనుమతించవలసిందిగా కేంద్రాన్ని కోరడం జరుగుతుందని శ్రీ బాలకృష్ణన్ అన్నారు

అజ్ఞాత వ్యక్తి కాల్పులు

ఒకరు మృతి

గ్వాలియర్ నవంబరు 30

ఇక్కడకు 100 కిలో మీటర్ల దూరాన గల భిండ్‌లో నిన్న మున్సిపల్ ఎన్నికల ఓట్లు లెక్కింపు సందర్భంగా చేరిన జన సమూహంపై అజ్ఞాత వ్యక్తి కాల్పులు జరపగా ఒక వ్యక్తి మృతిచెందడం మరో ముగ్గురు గాయపడటం జరిగింది గాయపడిన వారిలో మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ కూడా వున్నారు

తమిళనాడులో రేషనింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మద్రాసు నవంబరు 29

తమిళనాడులో రేషనింగ్ ప్రవేశపెట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి

రాష్ట్ర ఆహారశాఖ మంత్రి శ్రీ పి. నారాయణస్వామి విలేకరులతో నేడు మాట్లాడుతూ రేషనింగ్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా వుందని అన్నారు

అయితే చట్టబద్ధ రేషనింగ్ ప్రవేశపెట్టాలా లేక మామూలు రేషనింగ్ ప్రవేశపెట్టాలా అన్న విషయాన్ని నిర్ణయించవలసి వుందని అన్నారు ఆహార ధాన్యాల కొరత వల్ల రాష్ట్రానికి ఏర్పడిన యిబ్బందులను ఎదుర్కొనేందుకు అదనంగా ఆహార ధాన్యాలను సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరామన్నారు

7వ వారం
జగపతి పిక్చర్స్
మంచి మనుషులు
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-దర్శకుడు వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.
అన్నపూర్ణా ఫిలింస్ లిమిటెడ్
ANNAPURNA



విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: సి రాఘవాచారి. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ, 520004 R. No. 1138/57.